News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :134 | ఖమ్మం | ఆదివారం, జూన్ 29, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి..
# పలువురికి గాయాలు..

### జర్నలిస్టులను చంపేస్తారా?
### అవసరమైతే కేటీఆర్ ఇంటికి వెళతా!

- నిరసనకు రాళ్లు, రాడ్లు ఎందుకని ప్రశ్నించిన 'మహాన్యూస్' వంశీ
- మహాన్యూస్ తప్పు చేసి ఉంటే క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని వ్యాఖ్య
- కానీ దాడుల సంస్కృతి ఏమిటని నిలదీత
- నరికేస్తాం, చంపేస్తామని బెదిరించడం ఏమిటని ఆగ్రహం



హైదరాబాద్‌లోని మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై చోటు చేసుకున్న దాడి గర్హనీయం. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే తెలియచేసే విధానం ఒకటి ఉంటుంది. ఇందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదు. మహా న్యూస్ ఛానెల్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు తప్పనిసరిగా ఖండించాలి. ఈ దాడికి కారకులైనవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**వివరాల్లోకి వెళితే..**

హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లో ఉన్న మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై జూన్ 28, 2025న మధ్యాహ్నం 2:00 గంటల సమయంలో ఈ దాడి జరిగింది

**దాడి కారణం:**

సోషల్ మీడియా పోస్టుల ప్రకారం, మహా న్యూస్ ఛానెల్‌లో ప్రసారమైన కొన్ని కథనాలు,

వివరాలు 2లో..



## ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా
# అభివృద్ధి ఆగదు

- 'ఎన్ కన్వెన్షన్' తొలగించాక నాగార్జున ప్రభుత్వానికి 2 ఎకరాలు అప్పగించారు!: రేవంత్ రెడ్డి కితాబు
- హైదరాబాద్ అభివృద్ధి ఆగదన్న రేవంత్ రెడ్డి
- కంచ గచ్చిబౌలి అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టత
- కొత్త కంపెనీల ఏర్పాటుతో 5 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ
- కాలుష్య నియంత్రణకు 3 వేల ఎలక్ట్రిక్ బస్సుల ఏర్పాటుకు నిర్ణయం

వివరాలు 2లో..



ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రభుత్వం తొలగించగా, ఆ తర్వాత ఆయన స్వయంగా స్పందించి చెరువుకు ఆనుకొని ఉన్న రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి నగర అభివృద్ధికి నిజమైన హీరోగా నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.

## 33 మందికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి

రెవెన్యూ శాఖలో స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పనిచేస్తున్న 33 మందికి అదనపు కలెక్టర్లుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు అనంతరం 2020లో ప్రతి జిల్లాకు ఇద్దరు అదనపు కలెక్టర్లను ప్రభుత్వం నియమించింది. ఒకరిని రెవెన్యూ విభాగానికి, మరొకరిని స్థానిక సంస్థల విభాగానికి కేటాయించింది. అయితే, రెవెన్యూ విభాగానికి నియమించిన అదనపు కలెక్టర్ల పోస్టులకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తూ వస్తున్నారు. రెవెన్యూ శాఖలో ఇదే చివరి క్యాడర్ పోస్టు.

వివరాలు 2లో..

## మీ అంతరిక్షయాత్ర.. నవయుగానికి శుభారంభం

### శుభాన్షు శుక్లాతో ప్రధాని మోదీ సంభాషణ




అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌లో పరిశోధనలు చేస్తున్న మొదటి భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లాతో ప్రధాని మోదీ ఇంటరాక్ట్ అయ్యారు. ఆక్సియం-4 మిషన్ లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న శుభాన్షు శుక్లాతో ప్రధాని మోదీ శనివారం (జూన్?28) మాట్లాడారు.

వివరాలు 2లో..

## 'సింగరేణి' ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



సింగరేణి కార్మికులు, ఉద్యోగుల కోసం అమలు చేస్తున్న ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రామగుండం-1 బొగ్గు గని ఏరియాలో సపోర్టుమెన్‌గా పనిచేస్తున్న పెంద్రి రంజిత్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు ఎస్‌బీఐలో వేతన ఖాతా ఉంది. సింగరేణి కార్మికుల వేతన ఖాతాలకు ప్రమాద బీమా పథకం అమలు చేస్తున్నారు. దాంతో ఆయన భార్య లతకు రూ.1.20 కోట్ల బీమా పరిహారం సొమ్ము చెక్కును శనివారం ప్రజాభవన్‌లో భట్టి అందజేశారు. కార్యక్రమంలో నవీన్‌మిత్తల్ తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి**

సింగరేణి సంస్థ చేపడుతున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్, 500 మెగావాట్ల పవన,

వివరాలు 2లో..

## 'మహా టీవీ' వివాదం... లీగల్ నోటీసులు
# పంపిన బీఆర్ఎస్ పార్టీ

- మహా టీవీ యాజమాన్యానికి బీఆర్ఎస్ పార్టీ లీగల్ నోటీసులు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్‌పై అసత్య ప్రచారమని ఆరోపణ
- విధానం మార్చుకోకపోతే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక

ఫోన్ ట్యాపింగ్ కేసు వ్యవహారంలో తమ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లను లక్ష్యంగా చేసుకుని ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారానికి పాల్పడుతోందని ఆరోపిస్తూ ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ మహా టీవీ యాజమాన్యానికి బీఆర్ఎస్ పార్టీ లీగల్ నోటీసులు జారీ చేసింది. ఛానల్ కార్యాలయంపై దాడి జరిగిన రెండు గంటల వ్యవధిలోనే ఈ నోటీసులు పంపడం చర్చనీయాంశంగా మారింది. తమ నాయకులపై జర్నలిజం ముసుగులో వ్యక్తిగతంగా విషం చిమ్ముతుండటంతో నోటీసులు ఇచ్చినట్లు

వివరాలు 2లో..



## నేడు జాతీయ పసుపు బోర్డు ప్రారంభం



### నిజామాబాద్‌కు అమిత్‌షా రాక

ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పసుపు రైతుల ఏళ్లనాటి కల ఫలించనుంది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఆదివారం ప్రారంభించనున్నారు.

వివరాలు 2లో..

## జగన్‌కు రాష్ట్రంలో పర్యటించే అర్హత లేదు



మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు రాష్ట్రంలో పర్యటించే అర్హత లేదని పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. శనివారం విశాఖ తెదేపా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "జగన్ అధికారంలో ఉండగా

వివరాలు 2లో..

## నిజాలు బయటపడుతుంటే ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది...

### మహా న్యూస్ కు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి



- మహా న్యూస్ కార్యాలయంపై దాడిని ఖండించిన ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల
- ఇది బీఆర్ఎస్ గూండాల పనేనని తీవ్ర ఆరోపణ
- గతంలో తన ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని వెల్లడి
- ట్యాప్ చేసిన ఆడియోను వైవీ సుబ్బారెడ్డి తనకు వినిపించారని వ్యాఖ్య
- నిజాలు బయటపడుతున్నాయనే భయంతోనే దాడులని విమర్శ
- బీఆర్ఎస్ పార్టీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..

## ఎఫ్‌సీఐ, పౌరసరఫరాల సంస్థ గోదాములపై సౌరవిద్యుత్తు ఉత్పత్తి



### తెదేపా పార్లమెంటరీ పక్ష నేత శ్రీకృష్ణదేవరాయలు

రాష్ట్రంలోని భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ), పౌరసరఫరాల సంస్థల పరిధిలోని గోదాములపై సౌర విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెదేపా పార్లమెంటరీ పక్ష నేత, భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి కన్సల్టేటివ్ కమిటీ(ఎస్ఎల్‌సీసీ) ఛైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మొత్తం 60 మెగావాట్ల మేర ఉత్పత్తికి అవకాశం ఉందని వివరించారు. శనివారం విజయవాడలోని ఎఫ్‌సీఐ కార్యాలయంలో కమిటీ సమావేశం జరిగింది. అనంతరం

వివరాలు 2లో..

## ఆన్ లైన్ మోసాలు పెరిగాయి... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- విజయవాడలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత
- సీసీ కెమెరాల ఏర్పాటుతో రాష్ట్రంలో నేరాలు తగ్గాయన్న మంత్రి
- టెక్నాలజీ వాడకంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుందని ప్రశంస
- ప్రతి గ్రామం, వీధి నిఘా నీడలోకి తీసుకురావడమే లక్ష్యమని వెల్లడి
- ఆలయాలు, చర్చిలు, మసీదుల కోసం 28 సురక్షా డివైస్ కిట్ల పంపిణీ
- ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

వివరాలు 2లో..



# ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా అభివృద్ధి ఆగదు

- మొదటి పేజి తరువాయి

శనివారం నాడు పీజేఆర్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి విషయంలో ఎలాంటి ఆటంకాలనైనా అధిగమిస్తామని, కంచ గచ్చిబౌలి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. కొన్ని అడ్డంకులు ఎదురవుతున్నా అవి తాత్కాలికమేనని, వాటిని అధిగమించి ముందుకు సాగుతామని ఆయన అన్నారు. కంచ గచ్చిబౌలిలో కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా సుమారు 5 లక్షల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా దివంగత నేత పీజేఆర్ సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. హైదరాబాద్ నగరానికి కృష్ణా, గోదావరి జలాలను తీసుకురావడంలో పీజేఆర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. హైటెక్ సిటీ ఏర్పాటుకు పునాది వేసింది కూడా పీజేఆర్ అని అన్నారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి శంకుస్థాపన చేయగా, చంద్రబాబు దానిని మరో స్థాయికి తీసుకెళ్లారని గుర్తు చేశారు.

**ప్రపంచ నగరాలతో పోటీ**

హైదరాబాద్ నగరం న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడాలని ఆకాంక్షించారు. 'రైజింగ్ తెలంగాణ-2047' లక్ష్య సాధన కోసం తమ ప్రభుత్వం ఒక యజ్ఞంలా పనిచేస్తోందని, దీనికి ఎంతమంది రాక్షసులు అడ్డుపడినా వెనుకాడేది లేదని ఆయన అన్నారు. ఈ లక్ష్య సాధనలో అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చారు.

**భవిష్యత్ ప్రణాళికలు.. కాలుష్య నియంత్రణ**

భవిష్యత్ హైదరాబాద్ కోసం తమ ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని రేవంత్ రెడ్డి వివరించారు. ఢిల్లీలో కాలుష్యం, చెన్నైలో వరదలు, బెంగళూరులో ట్రాఫిక్ సమస్యల నుంచి పాఠాలు నేర్చుకొని హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని అన్నారు. ఇందులో భాగంగా నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు డీజిల్ బస్సుల స్థానంలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసే వారికి పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

నగరంలో వరద ముంపునకు నాలాలు, చెరువుల కబ్జాలే ప్రధాన కారణమని ముఖ్యమంత్రి విమర్శించారు. బతుకమ్మకుంటను కొందరు బీఆర్ఎస్ నేతలు కబ్జా చేస్తే తమ ప్రభుత్వం దానిని విడిపించిందని గుర్తు చేశారు. కేవలం అక్రమ నిర్మాణాలను మాత్రమే 'హైడ్రా' ద్వారా కూల్చివేసినట్లు స్పష్టం చేశారు.

**భారత్ ఫ్యూచర్ సిటీ.. నియోజకవర్గాల పునర్విభజన**

హైదరాబాద్‌పై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించేందుకే 30 వేల ఎకరాల్లో 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. 2029లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో శేరిలింగంపల్లి వంటి పెద్ద నియోజకవర్గాలు నాలుగుగా విడిపోయే అవకాశం ఉందని, దీనివల్ల అందరికీ అభివృద్ధిలో భాగస్వామ్యం లభిస్తుందని సీఎం వివరించారు.

# మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి.. పలువురికి గాయాలు..

- మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి నాయకుడు కేటీఆర్‌పై తప్పుడు కథనాలు ప్రసారం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కథనాలు, థంబ్‌నెయిల్స్ BRS కార్యకర్తలలో ఆగ్రహానికి కారణమయ్యాయని చెబుతున్నారు. అయితే కార్యకర్తలు మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేసి, కార్యాలయ అద్దాలు, పలు కార్లను ధ్వంసం చేశారు. కొందరు కార్యకర్తలు ఆఫీసు లోపలికి కూడా ప్రవేశించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడి సమయంలో నటుడు సుహాస్ తన చిత్రం 'ఉప్పు కప్పురంబు' ప్రమోషన్ కోసం మహా న్యూస్‌కి ఇంటర్వ్యూ ఇవ్వడానికి వచ్చారు. దాడి కారణంగా ఆయన ఆందోళనకు గురై, వెంటనే అక్కడి నుండి వెళ్లిపోయారు. %BRS% విద్యార్థి విభాగం నాయకులు శాంతియుతంగా నిరసన తెలపడానికి వచ్చినప్పటికీ, మహా న్యూస్ సిబ్బంది దాడి చేయడంతో పరిస్థితి ఉద్రిక్తమైందని, దీంతో BRSV నాయకులు తిరిగి దాడి చేశారని కొన్ని పోస్టులు పేర్కొన్నాయి. ఈ ఘటనలో కొందరు %దీ=ాం% నాయకులు గాయపడినట్లు తెలుస్తోంది. అయితే ఈ దాడిని పలువురు తీవ్రంగా ఖండించారు. జనసేన పార్టీ, ఇతర వ్యక్తులు ఈ దాడిని ప్రజాస్వామ్య విరుద్ధంగా పేర్కొన్నారు. మీడియాపై అభ్యంతరాలు ఉంటే, చట్టపరమైన మార్గాల ద్వారా నిరసన తెలపాలని, దాడులు సమంజసం కాదని సూచించారు. మీడియా గొంతును నొక్కే ఇలాంటి ప్రయత్నాలను సహించరాదని పేర్కొన్నారు. అంతేకాకుండా దాడికి కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు సోషల్ మీడియా ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం లేదా పోలీసు శాఖ నుండి ఈ దాడి గురించి అధికారిక ప్రకటన లేదా చర్యలకు సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. అయితే, ఈ ఘటనపై తెలంగాణ ప్రభుత్వం తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు ఈ ఘటనపై సోషల్ మీడియా ప్లాట్ ఫాం ట్విట్టర్లో స్పందించారు. ' హైదరాబాద్ మహా టీవీ హెడ్ ఆఫీసుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజావాణి వినిపించే మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలి. మహా టీవీపై దాడి చేసినవారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కథనాలు,ప్రసారాల పట్ల అభ్యంతరాలు ఉంటే, తెలియజేయవచ్చు. వివరణ కోరవచ్చు, ఖండన అడగవచ్చు. ఇటువంటి దాడులు క్షమార్హం కాదు. మహా యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నాను.' అని చంద్రబాబు అన్నారు. ఇక, మంత్రి నారా లోకేష్ కూడా మహాన్యూస్ పై దాడిని ఖండించారు. 'తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తున్నాను. హైదరాబాద్ లోని ఛానల్ కార్యాలయంపై దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణం. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదు. ప్రజలు, సమాజం దీన్ని ఆమోదించరు. మహా న్యూస్ యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు సంఘీభావం తెలుపుతున్నాను.' అని లోకేష్ అన్నారు.

హైదరాబాద్‌లోని మహా న్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై బీఆర్ఎస్ వర్గీయులు దాడి చేశా రంటూ ఛానల్ ఎండీ వంశీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ దాడిని ఖండించారు. నిరసన వ్యక్తం చేయాలనుకుంటే రాళ్లు, రాడ్లు వంటి ఆయుధాలు ఎందుకు తెచ్చారని ఆయన ప్రశ్నించారు. శాంతియుతంగా కార్యాలయం ఎదుట నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికీ ఇలాంటి దాడులకు పాల్పడటం దుర్మార్గమని అన్నారు. ఒకవేళ మహాన్యూస్ ఏదైనా తప్పు చేసి ఉంటే క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి దాడులను ప్రజలు హర్షిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ఇరవై మందికి పైగా కర్రలు, రాళ్లతో దాడి చేస్తుంటే తమ సిబ్బంది ప్రాణాలకు తెగించి వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆయన తెలిపారు. జర్నలిస్టులపై దాడులు చేస్తే వారి ప్రాణాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులను చంపేస్తారా? సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు? అని ఆయన ప్రశ్నించారు. ఈ దాడి మంచి చేస్తుందా, చెడు చేస్తుందా అని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆలోచించాలని సూచించారు. కొందరు ఈ దాడికి మద్దతు పలుకుతున్నారని, ఇలాంటి ఘటనలు ఎదురైతే వారిని ఎవరు కాపాడుతారని ఆయన ప్రశ్నించారు. ఈ దాడిపై మహాన్యూస్ తప్పకుండా పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. దాడి చేసింది బీఆర్ఎస్ కార్యకర్తలు, కేటీఆర్ అనుచరులని అర్థమవుతోందని వంశీ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ గురించి, తమ నాయకుడి గురించి ఎందుకు మాట్లాడుతున్నారని దాడి చేసిన వారు నినాదాలు చేశారని ఆయన తెలిపారు. నరికేస్తాం, చంపేస్తాం, పొడిచేస్తామని బెదిరించారని ఆయన వాపోయారు. కేసీఆర్ నాయకత్వంలోని పార్టీలో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం ఏమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజాన్ని ఎటువైపు తీసుకువెళుతున్నారని ప్రశ్నించారు. మేము ఏదైనా తప్పు చేసి ఉంటే నిలదీయవచ్చని వంశీ అన్నారు. అవసరమైతే తాను కేటీఆర్ ఇంటికి వెళతానని లేదా కేటీఆర్ తన స్టూడియోకు రావొచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ దాడి ఘటనలో కొంతమందిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోందని, పోలీసు విచారణపై తనకు పూర్తి విశ్వాసం

ఉందని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేసీఆర్ మాట్లాడితే బాగుంటుందని ఓ జర్నలిస్టుగా తాను కోరుకోవడంలో తప్పేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ దాడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. మీడియాపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆన్ లైన్ మోసాలు పెరిగాయి... ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

"గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండండి. క్షణికావేశంలో వాటిని క్లిక్ చేస్తే మీ కష్టార్జితం మొత్తం సైబర్ నేరగాళ్ల పాలవుతుంది" అంటూ రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రజలను తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయని, సాంకేతి కతను మంచి కోసం ఎంతగా వాడుతున్నామో, చెడుకు కూడా అంతేస్థాయిలో వినియోగిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. విజయవాడలో శనివారం జరిగిన 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

**టెక్నాలజీతోనే నేరాలకు అడ్డుకట్ట**

సైబర్ నేరాలతో పాటు, భౌతిక నేరాలను కూడా సాంకేతిక పరిజ్ఞానంతోనే అరికట్టగలమని మంత్రి అనిత స్పష్టం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతల

పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రతి వీధి, ప్రతి గ్రామాన్ని సీసీ కెమెరాల నిఘా నీడలోకి తీసుకురావడమే మా లక్ష్యం. టెక్నాలజీ వినియోగంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుండటం అభినందనీయం" అని ఆమె అన్నారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వాటి ఏర్పాటుతో రాష్ట్రవ్యాప్తంగా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

**ప్రార్థనా మందిరాలకు 'సురక్షా' కవచం**

ఈ కార్యక్రమంలో భాగంగా, జిల్లాలోని ఆలయాలు, చర్చిలు, మసీదుల భద్రత కోసం ప్రత్యేకంగా రూపొందించిన 28 'సురక్షా డివైస్ కిట్ల'ను మంత్రి పంపిణీ చేశారు. ఈ పరికరాల ద్వారా ప్రార్థనా మందిరాల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ, "ప్రజల భాగస్వామ్యంతోనే నేరరహిత సమాజం సాధ్యం. 'సురక్షా 360' కార్యక్రమం ద్వారా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసి, ప్రతి పౌరుడికి భద్రతాభావం కల్పిస్తాం" అని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 'మహా టీవీ' వివాదం... లీగల్ నోటీసులు పంపిన బీఆర్ఎస్ పార్టీ

- మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పార్టీ తెలిపింది. గత కొంతకాలంగా ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి మహా టీవీ తమ యూట్యూబ్ ఛానల్‌లో తప్పుడు థంబ్‌నెయిల్స్‌తో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వార్తా కథనాలను ప్రసారం చేస్తోందని బీఆర్ఎస్ తన నోటీసులో ఆరోపించింది. పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఛానల్ తన వైఖరి మార్చుకోలేదని, జర్నలిజం ముసుగులో తమ పార్టీ నాయకత్వంపై వ్యక్తిగత దూషణలకు దిగుతోందని బీఆర్ఎస్ వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యంగా 'తమ్మినేని తమ్ముడు' వంటి పాత్రలతో కించపరిచేలా కథనాలు రూపొందించి, తమ నేతల ప్రతిష్ఠకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వంలోని కొందరు నేతలతో కుమ్మక్కై మహా టీవీ యాజమాన్యం ఈ దుష్ప్రచారానికి పాల్పడుతోందని పార్టీ ఆరోపించింది.

ఇప్పటికైనా మహా టీవీ వైఖరి మార్చుకోకపోతే, చట్టపరమైన చర్యలు తీవ్రంగా ఉంటాయని బీఆర్ఎస్ హెచ్చరించింది. గతంలో మంత్రి కొండా సురేఖపై తమ పార్టీ వేసిన రూ.100 కోట్ల పరువు నష్టం దావా, క్రిమినల్ డెఫమేషన్ కేసును ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఆ కేసులో న్యాయస్థానం, ఎన్నికల సంఘం ఆమెను హెచ్చరించిన విషయాన్ని ప్రస్తావించింది.

మహా టీవీ కూడా తమ విధానాలు మార్చుకోని పక్షంలో అదే తరహాలో పరువు నష్టం దావా, క్రిమినల్ చర్యలు తప్పవని స్పష్టం చేసింది. వార్తా సంస్థగా మహా టీవీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జర్నలిజాన్ని వ్యక్తిగత ఎజెండాలకు కాకుండా ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.

# నేడు జాతీయ పసుపు బోర్డు ప్రారంభం

- మొదటి పేజి తరువాయి

అనంతరం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగే 'రైతుసభ'లో పాల్గొని ప్రసంగిస్తారు. కంఠేశ్వర్ కూడలిలో మాజీ మంత్రి డి.శ్రీనివాస్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలోనూ ఆయన పాల్గొంటారు. కేంద్ర హోంమంత్రి పర్యటన నేపథ్యంలో కలెక్టరేట్ ఆవరణలో హెలిప్యాడ్‌ను సిద్ధం చేయడంతోపాటు నగరంలో బందోబస్తు పటిష్ఠం చేశారు.

**పసుపు రైతుకు మహర్దశ**

పసుపు మద్దతు ధర రూ.15 వేలు చెల్లించాలని, జాతీయ బోర్డు ఏర్పాటు చేయాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా రైతులు ఎన్నో పోరాటాలు సాగించారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో 176 మంది రైతులు ఎంపీ అభ్యర్థిగా ఎన్నికల నామినేషన్ దాఖలు చేసి దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యారు. ఆ సమయంలో పసుపు బోర్డు ఏర్పాటుకు హామీ ఇచ్చిన కేంద్రం తాజాగా దాన్ని నెరవేరుస్తోంది. తమిళనాడులోని ఈరోడ్, మహారాష్ట్రలోని సాంగ్లీ తర్వాత నిజామాబాద్‌లోనే జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ఏర్పాటు కానుంది. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పసుపు పంట ఎక్కువగా సాగవుతుంది. ఏడాదికి దాదాపు 8 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఈ నేపథ్యంలో కొత్తగా బోర్డు ఏర్పాటైతే రైతులకు మద్దతు ధర దక్కుతుంది. జాతీయస్థాయి సంస్థలు నేరుగా పసుపు దిగుబడులు సేకరించడం వల్ల అంతర్జాతీయ స్థాయి మార్కెట్ సౌలభ్యం దక్కనుంది.

## దొంగలకు భయం పట్టుకుంది...
## మహా న్యూస్ కు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలి

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై వార్తలు ప్రసారం చేస్తున్న మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై దాడికి పాల్పడడాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా ఖండించారు. వాస్తవాలను వెలికితీస్తున్న మీడియా సంస్థపై భౌతిక దాడులకు దిగడం అప్రజాస్వామికమని ఆమె అన్నారు. "తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ పై వాస్తవాలను ప్రసారం చేస్తున్న మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై, బీఆర్ఎస్ గూండాల దాడిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ఛానెల్ లో పనిచేసే సిబ్బందిపై, ముఖ్యంగా మహిళా జర్నలిస్టుల మీద దాడి హేయమైన చర్య. ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించడంతో పాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తాయి. నా ఫోన్ ట్యాప్ చేశారు. ట్యాప్ చేసిన ఆడియోనే వైవీ సుబ్బారెడ్డి గారు నాకు వినిపించారు. ఉన్నమాట అంటే ఉలుకెక్కువ అన్నట్లు... ఫోన్ ట్యాపింగ్ విషయంలో మీ దొంగ చెవులను పసిగడుతుంటే దాడులకు దిగుతారా? వాస్తవాలు చెప్పే వాళ్లను చంపాలని చూస్తారా? అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎవరి ఫోన్లనైనా ట్యాప్ చేయవచ్చా? అడిగినోళ్లకు సైతం ట్యాప్ చేసిన కాల్ రికార్డ్స్ పంపవచ్చా? దొంగతనంగా ఫోన్లు ట్యాప్ చేసి నీచానికి ఒడిగడతారా? తీగ లాగుతుంటే డొంక కదులుతుంది అన్నట్లు సిట్ విచారణలో నిజాలన్నీ బయట పడుతుంటే, ట్యాపింగ్ దొంగలకు భయం పట్టుకుంది. తక్షణమే మహా న్యూస్ యాజమాన్యానికి బీఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

# జగన్‌కు రాష్ట్రంలో పర్యటించే అర్హత లేదు

- మొదటి పేజి తరువాయి

ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ శ్రేణుల్ని రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారు. పోలవరం ప్రాజెక్టును జగన్ నిర్లక్ష్యం చేయడంతోనే విశాఖకు తాగునీటి కష్టాలు వచ్చాయి. ఆయనకు పరిపాలనపై కనీస పరిజ్ఞానం లేదు. ఇప్పుడు రీకాల్ బాబు అంటున్నారు. రాష్ట్ర ప్రజలు మరోసారి జగన్‌నే వెనక్కి పంపిస్తారు' అని అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రుషికొండ భవనాల వినియోగంపై ప్రభుత్వం త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. జగన్‌కు రాజకీయాల్లో ఉండటానికి అర్హత లేదని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వైకాపా 'రీకాల్ బాబు' అంటే.. తాము 'క్విట్ పాలిటిక్స్ జగన్' అనే నినాదం ఇస్తున్నామని పేర్కొన్నారు. విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడు గండిబాబ్జీ, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఛైర్మన్ తాతయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

# 'సింగరేణి' ప్రమాద బీమా పథకం దేశానికి ఆదర్శం

- మొదటి పేజి తరువాయి

500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్(పీఎస్‌పీ)ల పనుల్లో వేగం పెంచాలని ఉప ముఖ్యమంత్రి భట్టి అధికారులను ఆదేశించారు. శనివారం ప్రజాభవన్‌లో విద్యుత్ ప్లాంట్లపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ... "రిజర్వాయర్లలో ఏర్పాటు చేయనున్న ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లకు అనుమతుల కోసం నీటిపారుదల శాఖకు లేఖలు రాయాలి. ఐదు జిల్లాల్లో ఏర్పాటు చేయతలపెట్టిన 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డీపీఆర్‌లను జులై నెలాఖరుకల్లా సిద్ధం చేయాలి. మేడిపల్లిలో 500 మెగావాట్ల పీఎస్‌పీ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టండి. రాజస్థాన్ విద్యుత్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1,500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలి" అని ఆదేశించారు. తెలంగాణలో సింగరేణి నిర్మించాల్సిన 800 మెగావాట్ల థర్మల్ ప్లాంటుపైనా చర్చించారు.

# ఎఫ్‌సీఐ, పౌరసరఫరాల సంస్థ గోదాములపై సౌరవిద్యుత్తు ఉత్పత్తి

- మొదటి పేజి తరువాయి

ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పౌరసరఫరాల సంస్థ, ఎఫ్‌సీఐ గోదాములపై సౌరవిద్యుత్తు ఉత్పత్తికి సంబంధించి సీఎం చంద్రబాబు సూచనల మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఖాళీగా ఉన్న ఎఫ్‌సీఐ గోదాములను పౌరసరఫరాల సంస్థకు లీజ్‌కు ఇచ్చే ప్రతిపాదన పరిశీలిస్తున్నామని తెలిపారు. ఎఫ్‌సీఐ ద్వారా రాష్ట్రంలో 25 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు వీలుండగా.. గతేడాది 10 లక్షల టన్నులు మాత్రమే సేకరించారని శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. మూడోపక్షం ఆధ్వర్యంలో గోదాముల్లో బియ్యం నిల్వలను తనిఖీ చేయించే విధానం అమలు చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. సమావేశంలో రాష్ట్ర గోదాముల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎఫ్‌సీఐ జీఎం విజయ్‌కుమార్ యాదవ్‌తోపాటు పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మీ అంతరిక్షయాత్ర.. నవయుగానికి శుభారంభం

- మొదటి పేజి తరువాయి

మీరు ఈరోజు మాతృభూమికి దూరంగా ఉన్నప్పటికీ 140కోట్ల భారతీయు హృదయాలకు అత్యంత సన్నిహితులుగా ఉన్నారు. మీ పేరులో శుభం ఉంది.. మీ యాత్రకూడా నవయుగానికి శుభారంభం అవుతుంది"ప్రధాని మోదీ శుభాన్ష్? శుక్లాను అభినందించారు. 1984 ఏప్రిల్ 3న సోవియట్ సోయుజ్ T-11లో వింగ్ కమాండర్ రాకేష్ శర్మ చేసిన చారిత్రాత్మక మిషన్ తర్వాత..41 యేళ్ల తర్వాత 'కర్మన్ లైన్(గురుత్వాకర్షణ అవధులు) దాటిన మొదటి భారతీయుడు శుక్లా. అంతరిక్షం నుంచి శుక్లా ఒక మేసేజ్? ను షేర్? చేశారు. "ఇది ISSకి నా ప్రయాణ ప్రారంభం కాదు. భారతదేశం మానవ అంతరిక్ష విమాన కార్యక్రమం ప్రారంభం." అని అన్నారు శుక్లా. భారత్, హంగేరీ, పోలాండ్?, యూఎస్? నుంచి నలుగురు వ్యోమగాములతో కూడిన అంతరిక్ష మిషన్ ఆక్సియం -4 గురువారం సక్సెస్?ఫుల్? గా ప్రయోగించారు. భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన మొదటి భారతీయుడిగా రికార్డు సృష్టించారు. 1.4 బిలియన్ భారతీయుల కోరికలు, ఆశలు ,ఆకాంక్షలను తనతో తీసుకెళ్లారు.

అంతరిక్ష నౌకలోని ఆక్సియం 4 మిషన్ డ్రాగన్?క్యాప్సూల్? గురువారం ISS కు విజయవంతంగా డాక్ చేశారు. షెడ్యూల్ కంటే ముందే సాయంత్రం 4:05 గంటలకు అంతరిక్ష కేంద్రం హార్మొనీ మాడ్యూల్ అంతరిక్ష-ముఖ పోర్టుకు స్వయంగా డాకింగ్ అయింది. ఐఎస్ఎస్ లోని ఏడుగురు సభ్యులతో కూడిన ఎక్స్? పెడిషన్? 73 బృందం యాక్స్-4 సిబ్బందికి స్వాగతం పలికింది. సెక్యూరిటీ బ్రీఫింగ్? లో పాల్గొంది. నాసా మాజీ వ్యోమగామి పెగ్గీ విట్సన్, ఇస్రో వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ESA వ్యోమగాములు పోలాండ్? కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెస్కీ ,హంగేరీకి చెందిన టిబోర్ కాపు ఆక్సియమ్ 4 మిషన్ కోసం సిబ్బందిలో ఉన్నారు.

ISS కి చేరుకున్న తర్వాత గ్రూప్ కెప్టెన్ శుక్లా అంతరిక్షంలో 634వ మానవుడిగా ,ISS లోకి ప్రవేశించిన మొదటి భారతీయుడిగా రికార్డు సొంతం చేసుకున్నాడు. అంతరిక్ష ప్రయాణం అద్భుతమైన ఆపర్చునిటీగా అభివర్ణించాడు శుభాన్ష్? శుక్లా.

## 33 మందికి అదనపు కలెక్టర్లుగా పదోన్నతి

- మొదటి పేజి తరువాయి

వీరు అదనపు కలెక్టర్లుగా పని చేస్తున్నా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ స్కేల్‌ను పొందుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వానికి విజ్ఞప్తులు రావడంతో ప్రత్యేకంగా అదనపు కలెక్టర్ల పోస్టులను ఏర్పాటు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంపై డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ బ్రాంచి డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్, ట్రెసా అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతంకుమార్‌లు హర్షం వ్యక్తం చేస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మాదకద్రవ్యాల నిరోధక ర్యాలీ వడియారం అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో







**జూన్ 28 (సి కే న్యూస్) చేగుంట** :చేగుంట మండలం వడియారం గ్రామంలో మదక ద్రవ్యాల నిరోధక, ర్యాలీ నిర్వహించి యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని శనివారం అంతర్జాతీయ మార్గదర్శివాయ వ్యతిరేక సందర్భంగా వడియారం పాఠశాలలో ఉండాలని ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, రమ, స్రవంతి, రాణి, రేణుక, హై స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు విద్యార్థినీలు పాల్గొన్నారు

## మద్యపానం వద్దు ఆరోగ్యమే ముద్దు,

అంగన్ వాడి టీచర్, మమత





**జూన్ 28 (సి కే న్యూస్ ) చేగుంట:**చేగుంట మండల్ పోలంపల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో శనివారం నాడు మాదకద్రవ్యాల నివారణ, ర్యాలీ నిర్వహించి, అంగన్ వాడి టీచర్ మాట్లాడుతూ, యువతమత్తు పదార్థాలకు బానిస కాకుండా బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దు మాదక ద్రవ్యాలను వ్యతిరేకిస్తూ యువత చదువుపై శ్రద్ధచూపించాలి మీ భవిష్యత్తు మీపైనే ఉంది మరియు మీపై నమ్మకం ఉంచిన మీ తల్లిదండ్రులను మోసం చేయవద్దు మీరు ఒక ఉన్నత స్థాయికి ఎదగాలని వారు, మీపై ఆశలు ఉంటాయి కాబట్టి యువత చెడు అలవాటులకు దూరంగా ఉండి మిభవిష్యత్తును మీరే కాపాడుకోవాలని,వారు కోరారు మరియు, పిల్లలతో ప్రతిజ్ఞ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో,పొలంపల్లి ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయురాలు, శ్రీనివాస్, వినోద, ఆయా, రజిత, విద్యార్థులు విద్యార్థినిలు, పాల్గొన్నారు,

## పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి.

- 100 డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి.
- అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అశ్వాపురం ప్రతినిధి,( సాయి కౌశిక్),జూన్ 28,** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి జిల్లా ఎస్పీకి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్)జూన్ 28,**శనివారం స్థానిక ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ బాలబాలికల ఉన్నత పాఠశాల నందు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో చైతన్య సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు మత్తు పదార్థాల వినియోగం వాటి వలన కలిగే దుష్ఫలితాలు మరియు అక్రమ రవాణా అరికట్టడంపై చిన్న వయస్సు నుండి అవగాహన కలిగి ఉండాలని మత్తు పదార్థాలు వినియోగం వల్ల ఏర్పడుతున్న దుష్ఫలితాల గురించి మరియు అక్రమ రవాణా విద్యార్థి, విద్యార్థులు తెలిసిన వ్యక్తుల ద్వారా గాని, తెలియని వ్యక్తుల ద్వారా గాని వారికి తెలియకుండానే అక్రమ రవాణాకు బాధ్యులు అయ్యే అవకాశం ఉంది అని తెలిపినారు. అందుకే మీకు తెలియకుండా అపరిచిత వ్యక్తులు ఇచ్చే వస్తువులని అందులో ఏమి వస్తువులు ఉన్నాయి అని తెలుసుకొని ఇవ్వడం వల్ల బారిన పడకుండా చూసుకునే బాధ్యత మీదే అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లెందు బార్ అధ్యక్షుడు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్య దర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు కొండ నారాయణ, ఎస్. వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్.ఎం ఓ ఉమా శంకర్, బోధన, బోధనేతర , కోర్టు,పోలీసు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**(సి కే న్యూస్)** టెక్కలి నియోజకవర్గం, కోటబొమ్మాళి మండలం నిమ్మడ క్యాంపు కార్యాలయం లో శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు....

## కొత్త కొమ్ముగూడెం గ్రామంలో సింగరేణి ఉచిత వైద్య శిబిరం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 28,**సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల పంచాయితీ పరిధిలోని పునరావాస గ్రామమైన కొత్త కొమ్ముగూడెం గ్రామంలోని కమ్యూనిటీ హాల్ నందు శనివారం నాడు సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించబడినది.

సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల పరిసర ప్రాంతాల గ్రామస్తు లకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో భాగంగా కొత్త కొమ్ముగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు మరియు ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసినారు. ఈ వైద్య శిబీరంలో మొత్తం 25 మందికి సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడం జరిగింది. వ్యాధుల బారిన పడకుండా గృహ మరియు వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించవలసిన ఆవశ్యకత పై సింగరేణి వైద్యులు కొత్త కొమ్ముగూడెం గ్రామస్తులకు అవగాహన కలిపించడం జరిగిందని డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి వైద్యులు శేషగిరి రావు , ఏరియా హాస్పిటల్ సిబ్బంది రూప, సౌజన్య, సింగరేణి సేవ సమితి కో ఆర్డినేటర్ కె. వీ. మారేశ్వర రావు, కొత్త కొమ్ముగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింగరేణి జల, సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి.

- నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలి.
- ఇంధన శాఖ అన్ని విభాగాల ప్రాజెక్టుల పర్యవేక్షణకు డ్యాష్ బోర్డు.
- సింగరేణి పై సమీక్షలో ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 28,**సింగరేణి సంస్థ చేపట్టనున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాట్ల సన్నాహాలను మరింత వేగవంతం చేయాలని, కాల పరిమితిని విధించుకొని సత్వరమే ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు.

శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో సింగరేణి కాలరీస్ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టనున్న సోలార్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్, ఇతర పునరుత్పాదక విద్యుత్తు ప్లాంట్లపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% సింగరేణి సంస్థ లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ పై నిర్మించనున్న 300 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ పై నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ లకు ఇరిగేషన్ శాఖ ద్వారా రావాల్సిన అనుమతులకు లేఖలు రాయాలని ఆదేశాలు ఇచ్చారు. అనుమతుల కోసం నిత్యం సంబంధిత విభాగాలతో సంప్రదింపులు జరపాలని సూచించారు. అలాగే ఈ ప్రాజెక్టును పూర్తి లాభదాయకంగా చేపట్టేలా ఆదేశాలు ఇచ్చారు.

అలాగే సింగరేణి సంస్థ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో ఏర్పాటుచేయ తలపెట్టిన 500 మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డిపిఆర్ లను వచ్చే నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టును మరింత ఆమోదయోగ్యంగా మార్చేందుకు వీలుగా అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు.

రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ నీటి సంపు ఆధారంగా నిర్మించ తలపెట్టిన 500 మెగావాట్ల పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు.



అలాగే రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసే 800 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటుపైనా కూలంకశంగా చర్చించారు. రాజస్థాన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ఈ అంశాన్ని వీలైనంత త్వరగా క్యాబినెట్లో ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ ప్లాంట్ లతోపాటు సింగరేణి ఏర్పాటు చేయనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజీ సిస్టం వంటి ఇతర పనులపై కూడా ఆయన నిశితంగా సమీక్షించారు. ఇంధన శాఖకు సంబంధించిన అన్ని విభాగాల పనితీరును, చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుగా డాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించారు.

పథకాల అమలులో వేగం పెంచాలని ఆయన ఆదేశించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ . బలరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్, ఫ్లోటింగ్ సోలార్, పునరుత్పాదక ప్రాజెక్టులకు సంబంధించి వివరించారు.

సింగరేణి సంస్థ ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 7 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనుకుంటుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుండి పలు రకాల అనుమతులు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ వ్యాపార విస్తరణ చర్యల వల్ల సంస్థ సుస్థిర భవిష్యత్ సాధ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ అనీలా, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి. ఎం సుభాని, ఈడీ (ఎస్టీపీపీ) చిరంజీవులు, జీఎంలు జానకీ రామ్, శ్రీనివాసులు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మంచానికి పరిమితమైన గుబ్బల సతీష్

- జర్నలిస్టు కిరణ్ కుమార్ గండికోట ఆర్థిక సాయం..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూన్ 28,** మంచానికి పరిమితమైన సతీష్ కు ఆర్థిక సహాయాన్ని అందజేసిన కిరణ్ గండికోట .పూర్తి వివరాల్లోకి వెళితే ప్రమాదవశాత్తు గోడ కూలి నడుము మీద పడడంతో గుబ్బల సతీష్ వెన్నుపూస దెబ్బతిని రెండు కాళ్లు చచ్చుబడి పోయాయి. కుటుంబ పోషణకు ఆటోడ్రైవర్ వృత్తిగా జీవనం సాగిస్తున్న సతీష్ గత 15 సంవత్సరాలుగా మంచానికే పరిమితమై అవస్థలు పడుతున్న దీన పరిస్థితి.ఆర్థికంగా కుటుంబం నలిగిపోతుంది.వైద్యం, మెడిసిన్స్ కొరకు వేలాది రూపాయలు ఖర్చవుతుంది. సతీష్ దీన పరిస్థితి కుటుంబ ఇబ్బందులను ఆర్థిక ఇబ్బందులను గమనించిన గండికోట కిరణ్ గుబ్బల సతీష్ ఇంటికి వెళ్లి పరామర్శించి, అతని ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని నేనున్నానని ధైర్యం చెబుతూ..

సతీష్ కు ప్రతినెల వెయ్యి రూపాయలు మెడికల్ ఖర్చులకు అందజేస్తున్నారు.ఈనేపథ్యంలో సతీష్ రెండు కాళ్లు తొలగించకుంటే ప్రాణాలకే ప్రమాదమని, హైదరాబాద్ లోని ఓ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్లు చెప్పారు.సాయం చేయటానికి మంచి మనసుతో పాటు ఆర్థిక సాయం కూడా చేసే తత్వం ఉన్న కిరణ్ వారికి అండగా నిలిచి మెడికల్ ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.అంతేకాకుండా ఆపరేషన్ తరువాత గుబ్బల సతీష్ వారి కుటుంబ బతుకుతెరువు కోసం వ్యాపారం చేసుకుంటామని తెలిపారు.ఆపదలో ఉన్న వారికి చేయూతనివ్వు ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయి ఇంతకన్నా మానవత్వం దైవత్వం మరొకటి లేదు అనే కొటేషన్లు చదువుకొని వదిలిపెట్టే వారే ఉన్న నేటి సమాజంలో అందుకు భిన్నంగా కిరణ్ కుమార్ గండికోట ఆచరణ లో చేసి చూపుతున్నారు.గుబ్బల సతీష్ కుటుంబం వ్యాపారం చేసుకోవడానికి అవసరమయ్యే పెట్టుబడి పెడతానని హామీ ఇచ్చారు.. దీంతో పట్టణంలోని పలువురు జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గండికోట రీల్ హీరోల కంటే రియల్ హీరో అంటూ అభినందనలు తెలుపుతున్నారు.

## ఆకాశం వైపు చూస్తున్న నేలతల్లి

**జూన్ 28 ( సీ కే న్యూస్) చేగుంట** :రాష్ట్రవ్యాప్తంగా వర్షాకాలం మెదలై నెలగడుస్తున్న వర్షాలులేక రైతన్న మెగలపైకి చూస్తూ, ఓ వనమ్మ వనమ్మా వచ్చి మనెలను తలిని తడపమ అని రైతులు,ఎదురు చూస్తూ విత్తనం వితినం, నీవు కరుణిస్తే తప్ప మేము ఏమి చేయగలం గంగమ్మ,తల్లి రైతన్న లేని రాజ్యం చూడమ్మా, అంటు గ్రామాల్లో దేవులకు పూజలు అభిషేకాలు నిర్వహింస్తూ ఆకాశం వైపు చూసి మేఘం వస్తుంటే రైతులో ఆనందమే వేరు కరుణించు కపాడు గంగమ్మ, వర్షం వల్ల ప్రకృతి పులకరిస్తుంది చెట్లు, పూలు, పక్షులు, అన్ని సంతోషంగా ఉంటాయి మరియు వర్షం వల్ల ప్రకృతి సుందరంగా పచ్చగా ఉంటాయి,వర్షాలతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారు,

# హైడ్రాతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది

- ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కార్యాలయాలను నిర్మించాలి
- భూభారతిలో మార్పులు తేవాలి
- ఎల్ ఆర్ ఎస్ నిబంధనలను సవరించాలి
- రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్




**సి కె న్యూస్ ప్రతినిధి:** ప్రభుత్వం తీసుకున్న హైడ్రా నిర్ణయంతోనే రియల్ ఎస్టేట్ రంగం ఒక్కసారిగా కుప్పకూలి కుదేలయ్యింది. అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శని వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన కార్యాలయం నుండి విలేకరులతో మాట్లాడారు. హైడ్రా వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సామాన్య మధ్యతరగతి ప్రజలు ప్లాట్లు కొనే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతిలో కూడా స్వల్ప మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. కోర్టు కేసులో ఉన్న భూముల విషయంలో అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని కోర్టు పరిధిలో ఉన్న వివాదాల భూములకు పాస్ పుస్తకాలు జారీ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటే కోర్టు ధిక్కరణ కింద అధికారులకు ఇబ్బందులు తప్పవని తెలిపారు. ప్రభుత్వం ఎల్ ఆర్ ఎస్ గడువు పెంచి నాలా కన్వర్షన్ మీద ఎకరంలోపు భూములకు రిజిస్ట్రేషన్లు చేసేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వ%శీ% తీసుకున్న హైడ్రా నిర్ణయంతో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని,రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడ్డ ఎంతోమంది జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడ్డాయని వాపోయారు. ఎఫ్ టి ఎల్ పరిధిని 200 మీటర్లు కాకుండా కేవలం 30 మీటర్ల వరకే తగ్గించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎల్ ఆర్ ఎస్ కొరకు మీసేవ ద్వారా ఇండ్ల ఫ్లాట్లకు 10000 రూపాయలు కట్టించుకున్న ప్రభుత్వం ఇంతవరకు దాని రెగ్యులరైజేషన్ అమలు చేయలేదు అన్నారు. దాన్ని పెండింగ్ లేకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులర్ చేసేటట్టు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 142 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కొన్ని మాత్రమే పక్కా భవనాలు ఉన్నాయని లేనిచోట ప్రభుత్వం నూతన భవనాలు నిర్మించి రిజిస్ట్రేషన్ కార్యాలయం పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. కార్యాలయాలలో కంప్యూటర్ ఆపరేటర్లతో పాటు సిబ్బందిని పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా రియల్ ఎస్టేట్ గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి అంజయ్య గౌడ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, పట్టణ కార్యదర్శి ఐతగాని మల్లయ్య గౌడ్, సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, రాపర్తి జానయ్య, పట్టేటి కిరణ్, సారగండ్ల కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహా న్యూస్ మీడియా సంస్థ పై బిఆర్ఎస్ కార్యకర్తలు దాడి...”

- ఖండించిన పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొడుగు బాలవర్ధన్



**పెబ్బేరు జూన్28 (సి కే న్యూస్)**తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ టాపింగ్ జరిగిందనే వార్తలని, మహా న్యూస్ ఛానల్ కొన్ని రోజుల నుంచి ప్రసారం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే శనివారం కూడా ఫోన్ టాపింగ్ కథనాల గురించి సదరు న్యూస్ ఛానల్ ప్రసారం చేస్తు ఉంది. దీంతో కొంత మంది బిఆర్ఎస్ కార్యకర్తలు జూబ్లీహిల్స్ లోని మహా న్యూస్ ఛానల్ పై దాడి చేసి, కొన్ని రకాల కారుల అద్దాలని పగలకొట్టడంతో పాటు ఆఫీస్ లోపలకి చొరబడ్డారు.ఈ దాడిని పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గొడుగు బాలవర్ధన్ ఖండిస్తూ' మీడియాలో వచ్చే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే, తెలియచేసే విధానం ఒకటి ఉంటుంది.ఆ దారిలో వెళ్లకుండా అందుకు భిన్నంగా దాడులు చేయడం కరెక్ట్ కాదు. ఈ దాడిని ప్రజాస్వామ్య వాదులు ఖండించాలి. దాడికి కారణమైన బీఆర్ఎస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్వతంత్ర భారతదేశంలో మీడియాపై దాడి అనేది ఎంతో సిగ్గుపడాల్సిన విషయమని, తమ ఛానల్ పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని అన్నారు. మీడియా హక్కు అయినటువంటి వాక్ స్వతంత్రాన్ని ఇలా దాడులతో ఆపలేరని అన్నారు.బీఆర్ఎస్ గుండాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని ఎడల ధర్నాలు నిర్వహిస్తామని
భవిష్యత్తులో జర్నలిస్ట్ లపై దాడులు జరుగకుండా తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# జూలూరుపాడు కస్తూరిబా కళాశాలకు వెళ్లే రహదారి లో వెలగని స్ట్రీట్ లైట్స్, పారిశుద్ధ్యం శూన్యం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూన్ 28,** జూలూరుపాడు మండలం ఎస్సీ మాల కాలనీ వెళ్లే రోడ్డులో కస్తూరిబా బాలికల ఉన్నత జూనియర్ కళాశాల వెళ్లే రహదారిలో రోడ్డుకి ఇరుపక్కల చెత్తాచెదారం మరియు బహిర్భూమి వీధి దీపాలు వెలగని ఇబ్బందులు ఎదురవుతున్నాయి అడిగేవాళ్లు శూన్యం హాస్టల్ కు వారి తల్లిదండ్రులు సందర్శించడానికి వెళ్ళినప్పుడు ఇప్పటివరకు కాలువలు లో చెత్తాచెదారం మరియు బ్లీచింగ్ చల్లే నాధుడే కరువయ్యారు ఇదేమని అడిగే ప్రశ్నించే నాధుడే లేడు తల్లిదండ్రులు హాస్టల్ తమ పిల్లలను సందర్శించడానికి వచ్చినప్పుడు గేటు బయట ఉంచి హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారు కస్తూరిబా హాస్టల్ లో మెరుగైన విద్య అవకాశం కల్పించండి ఇకనైనా ఉన్నత అధికారులు మండల ప్రజా పరిషత్ అధికారులు గ్రామ పంచాయితీ సిబ్బందిగుర్తించి హాస్టల్ మౌలిక సదుపాయాలు సింగిల్ ఫేస్ కరెంటు ఏర్పాటు చేయాలి విద్యార్థిని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు

# చెక్కలోని గూడెం ప్రాథమిక పాఠశాల లో నీటి వసతులు టాయిలెట్స్ సమస్య పరిష్కారం

**తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ ఫోన్ చేసిన వెంటనే స్పందించిన కొందుర్గు గ్రామ సెక్రెటరీ సురేఖ**



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 28:**

రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల చెక్కలోని గూడ గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాల లో నీటి వసతులు టాయిలెట్స్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ తెలుసుకొని గ్రామ సెక్రెటరీ సురేఖ గారికి ఫోన్ చేసిన వెంటనే స్పందించిన ఆమె నీటి సదుపాయాలను బాత్రూమ్స్ రిపేర్ చేయించడం జరిగింది. అందుకు గారికి ప్రత్యేక ధన్యవాదాల తెలిసిన జి విజయ్ కుమార్ మరియు గ్రామస్తులు

# రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి...




- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎరువుల, విత్తనాల కొరత రాకుండా పటిష్ట చర్యలు
- ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల సాగును ప్రోత్సహించాలి
- ప్రతి ఏ.ఈ.ఓ. పరిధిలో నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు
- ఎరువుల వాడకం తగ్గేలా రైతులకు అవగాహన కల్పించాలి
- వ్యవసాయ, హార్టికల్చర్ శాఖల పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -28:**రాష్ట్రానికి ఆదర్శంగా ఖమ్మం జిల్లా వ్యవసాయ రంగం అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం వ్యవసాయ, ఉద్యానవన శాఖల పని తీరుపై అధికారులతో సమీక్షించారు.

వ్యవసాయ సాగు, ఎరువులు, విత్తనాల లభ్యత, రైతు భరోసా, రైతు భీమా, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్ మండలాల వారీగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఆధునిక సాగు పద్ధతులు పాటించడం, పంటల మార్పిడి విధానం అమలు వంటి కార్యక్రమాల్లో మన జిల్లా, రాష్ట్రంలో ఆదర్శవంతంగా తయారు చేయాలని సూచించారు.

ఎరువులు, విత్తనాల లభ్యత పట్ల ఎటువంటి ఫిర్యాదులు రాకుండా మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విత్తనాల నాణ్యత చాలా కీలకంగా పరిగణించాలని, ఎక్కడ కల్తీ విత్తనాలు విక్రయం జరగకూడదనీ, ఎరువులు, విత్తనాల లభ్యత లేక రైతులు లైన్ లో ఉన్నారు అనే మాట ఖమ్మం జిల్లాలో రావడానికి వీలు లేదని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులకు తన పరిధిలోని రైతుల గురించి సంపూర్ణ సమాచారం ఉండాలని అన్నారు.

9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసి, వ్యవసాయ రంగ ప్రాధాన్యతను తెలియజేసిందని, ప్రతి మండల వ్యవసాయ అధికారి తన పరిధిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.

జిల్లాలో ఎరువులు, విత్తనాల స్టాక్ లభ్యత వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ కావాలని అన్నారు. మన దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల విలువ చేసే ఆయిల్ పామ్ దిగుబడి చేసుకుంటున్నదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ పంట ఎక్కువ మొత్తంలో విస్తరించాలని అన్నారు.

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకోవాలని, ప్రతి క్లస్టర్ కు ఒకే రకమైన లక్ష్యాలు కాకుండా స్థానిక పరిస్థితుల కనుగుణంగా ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తనకు కేటాయించిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలని, రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. వరి పంట వైపు మాత్రమే రైతు మొగ్గు చూపకుండా లాభసాటి పంటల సాగు జరిగేలా చూడాలని అన్నారు.

ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చిన రైతుల నుండి, రైతు వాటా డీడీలు తీసుకోవాలని, ప్రభుత్వం నుంచి అవసరమైన మంజూరు పత్రాల జారీ వెంటనే జరిగేలా చూడాలని అన్నారు.

ఆధునిక సాంకేతికత ద్వారా వ్యవసాయం సాగు చేయడం వల్ల రైతులకు కలిగే లాభాలను వివరించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు వారి పరిధిలో ఎరువుల వినియోగం తగ్గించడం, నేచురల్ ఫార్మింగ్ పెంచడం, సాగు దిగుబడి పెంచడం వంటి అంశాలపై దృష్టి సారించి రైతులకు తరచూ అవగాహన కల్పించాలని అన్నారు.

పొలం మధ్యలో ఫిష్ పాండ్ అభివృద్ధి చేయడం వల్ల వచ్చే లాభాల గురించి రైతులకు వివరించాలని అన్నారు. ప్రతి ఇంచ్ భూమి పూర్తి స్థాయిలో వాడుతూ రైతుల ఆదాయం పెంచెందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

నేచురల్ ఫార్మింగ్ జరిగే పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని అన్నారు. జిల్లాలో ఇతర రైతులకు కూడా నేచురల్ ఫార్మింగ్ పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. నేచురల్ ఫార్మింగ్ చేసే రైతులతో సాధారణ రైతులకు అవగాహన కల్పన కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇంచార్జ్ జిల్లా ఉద్యానవన అధికారి ముత్యాలు, కూసుమంచి, వైరా, ఖమ్మం అర్బన్, సత్తుపల్లి, మధిర ఏడిఏలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, హార్టికల్చర్ అధికారిణి అనిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 1న ఎల్ హెచ్ పి ఎస్ ఆవిర్భావ సభ

**సి కె న్యూస్ ప్రతినిధి:** లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా బేరి ( ఎల్ హెచ్ పి ఎస్ ) ఆవిర్భావ దినోత్సవ సభ జూలై 1వ తేదీన ఖమ్మం పాత బస్టాండ్ ఎదుట గల శ్రీధర్ లాడ్జి కాన్ఫరెన్స్ హాలు లో నిర్వహించనున్నట్లు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు బద్రు నాయక్ , వీరానారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన లంబాడీల అభివృద్ధి అభ్యున్నతిను కాంక్షిస్తూ వారి హక్కుల సాధనకు ఒక వేదికగా లంబాడి హక్కుల పోరాట సమితి నంగా రాబేరి ( ఎల్ హెచ్ పి ఎస్ ) 1997 జులై ఒకటవ తేదీన ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ మహాజన ఉద్యమ నిర్మాత, సామాజిక ఉద్యమ సూర్యుడు మారోజు వీరన్న సూచన సలహాల నేపద్యంలో ఆవిర్భవించిన ఈ సంఘం ఇప్పటికీ 28 వసంతాలు పూర్తి చేసుకొని 29వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా సభను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. లంబాడి హక్కుల పోరాట సమితి నంగారా బేరి ఉద్యమ ఫలితంగానే తండాలను గ్రామ పంచాయితీలు మార్పు చేయడం జరిగిందని వెల్లడించారు. ఇంకా సాధించాల్సిన డిమాండ్లు చాలా ఉన్నాయని , ప్రధానంగా ఎస్టి రిజర్వేషన్ల పెంపుదల , మైదాన ప్రాంతాలలో ఐటిడిఏ ల స్థాపన , గిరిజన కార్పొరేషన్ పటిష్టత , లంబాడీల భాష గోర్ బో లి ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చడం వంటివి ఉన్నాయన్నారు. సభ లో వీటిపై చర్చించడమే కాకుండా లంబాడీల హక్కుల సాధనకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై తీర్మానం ప్రకటిస్తామన్నారు. ఉద్యమంబి పోరాటం ఫలితంగానే డిమాండ్లు నెరవేర్చుకోగలమని లేనిపక్షంలో మన ప్రత్యేక సంస్కృతి, సాంప్రదాయం, భాష తో పాటు లంబాడీల అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుత సంక్లిష్ట భారత రాజకీయాలలో భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక అత్యంత అవశ్యకర అంశమని స్పష్టం చేశారు. జూలై 1వ తేదీన ఉదయం 10 గంటలకు జరిగే ఈ సభకు ముందూ ఆర్ అండ్ బీ పూలే చౌక్ లో సంఘం జెండా ఆవిష్కరణ అనంతరం అక్కడి నుండి సభ జరిగే ప్రాంతం శ్రీధర్ లాడ్జి వరకు ప్రదర్శన ఉంటాయన్నారు. సభ లో బహుజనులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిన రష్మితకు ల్యాప్‌టాప్ బహూకరణ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -28:**ఇందూరి రష్మిత 2025 సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షల్లో 996/1000 మార్కులు సాధించి, తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానం పొందింది. ఈ అపూర్వ విజయాన్ని డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ కార్యదర్శి బండి నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ల దృష్టికి తీసుకెళ్లారు.

నగరపాలక సంస్థ కమిషనర్ చొరవతో, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ సమక్షంలో రష్మితను ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా, ఆమె ఉన్నత విద్యాభ్యాసానికి ఉపయోగపడేందుకు 70 వేల రూపాయల విలువ గల హెచ్పి ల్యాప్‌టాప్‌ను కలెక్టర్ చేతుల మీదుగా బహూకరించారు.

తన ప్రతిభకు తగిన గుర్తింపుగా రష్మిత, తమిళనాడు తంజావూరులోని శాస్త్ర యూనివర్సిటీలో బిటెక్ సిఎస్ఇ కోర్సులో సీటు సాధించింది. అయితే కుటుంబ పేదరికం కారణంగా చదువును కొనసాగించడంలో తీవ్ర ఆర్థిక సమస్యలు ఎదురయ్యాయి. తండ్రి సత్యనారాయణ ముత్తగూడెం గ్రామం లో ఒక ప్రైవేటు స్కూల్లో చిన్న ఉద్యోగి. ఈ నేపథ్యంలో ఆమె జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్, ఎన్నారై ఫౌండేషన్ లను సంప్రదించింది.

“కేవలం పేదరికం కారణంగా ఒక ప్రతిభాశాలి తన బంగారు భవిష్యత్తును కోల్పోకూడదు” అనే తాత్పర్యంతో ముగ్గురు అధికారులు రష్మితకు ఆర్థికంగా, మానసికంగా భరోసానిచ్చారు. ఈ సందర్భంగా వారు రష్మితకు “విద్యే నీకు ప్రపంచానికి పరిచయం. కష్టపడి చదువుకుంటే విజయాలు నిన్ను అనుసరిస్తాయి” అంటూ ప్రోత్సహక వాక్యాలు చెప్పారు.

దాతల సహకారం తో తనకు కళాశాల ఫీజులు కట్టడానికి ఎన్ఆర్ఐ ఫౌండేషన్ సిద్ధంగా ఉన్నట్లు కార్యదర్శి బండి నాగేశ్వర్ రావు తెలియజేశారు.

# రాసుమలగూడెం శ్రీ చైతన్య పొదుపు సంఘంకు ఉత్తమ సంఘం అవార్డు

- శ్రీ రామలింగేశ్వర సహకార సంఘం షాద్ నగర్ ఆధ్వర్యంలో
- అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసులుకు ఘనంగా సన్మానం



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 28:**రామలింగేశ్వర సహకార సంఘాల సమితి షాద్ నగర్ వారి 13వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా శ్రీ చైతన్య పొదుపు సంఘం రాసుమలగూడెం కు ఉత్తమ సంఘం అవార్డు ఇవ్వడం జరిగింది.సంఘం అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు దొడ్డి మహేందర్,కార్యదర్శి రామకృష్ణ, పాలకవర్గ సభ్యులు రాజు, నాగభూషణ్, శ్రీశైలం, శ్రీను,యాదమ్మ, స్వరూప, నర్సమ్మ, అమృత, నర్సమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## స్వేచ్ఛకు టీడబ్ల్యూజేఎఫ్ నివాళి

- కొవ్వొత్తులు వెలిగించి సంతాపం
- మహా టీవీపై దాడిని ఖండిస్తూ నిరసన



**సి కె న్యూస్ ప్రతినిధి:** కవి, రచయిత, జర్నలిస్టు స్వేచ్ఛకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ శనివారం నివాళి అర్పించింది. కొవ్వొత్తులు వెలిగించి ఖమ్మం జడ్పీ సెంటర్ లో సంతాపం ప్రకటించారు. ఆమె మరణం అత్యంత బాధాకరమని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, బాధ్యులు సయ్యద్ ఖదీర్ పేర్కొన్నారు. జర్నలిస్టుగా వివిధ మీడియా సంస్థల్లో తన అద్భుతమైన వ్యాఖ్యానంతో ఆకట్టుకున్నారని తెలిపారు. న్యూస్ రీడర్ గా పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్న స్వేచ్ఛ మనో వేధనతో బలవన్మరణానికి పాల్పడటం విషాదకరమని పేర్కొన్నారు. స్వేచ్ఛ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్వేచ్ఛ మృతికి జోహార్లర్పించారు.

**మహా టీవీపై దాడికి ఖండన**

వ్యతిరేక వార్తలు ప్రసారం చేస్తున్నారని మహా టీవీ పై దాడి చేయడాన్ని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఖండించింది. మహా టీవీ ఖమ్మం జిల్లా ప్రతినిధి రామకృష్ణ నేతృత్వంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి టీడబ్ల్యూజేఎఫ్ మద్దతు ప్రకటించింది. స్థానిక జడ్పీ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన నిరసనలో నేతలు మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సొంత పత్రికా, చానళ్లను నిర్వహిస్తూ ప్రత్యర్థులపై ఇష్టారీతిన వార్తలు ప్రసారం చేస్తూ... వారికి వ్యతిరేకంగా వార్తలు వస్తే మాత్రం దాడులకు పాల్పడడం అత్యంత దుర్మార్గమని అన్నారు. తాటి కాయంత అక్షరాలతో బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ప్రత్యర్థులపై విష ప్రచారాన్ని సాగిస్తున్న కేటీఆర్, కేసీఆర్ తమ దాకా వచ్చేసరికి దాడులకు పాల్పడటం హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ఫోరం రాష్ట్ర నాయకులు టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కృష్ణ, నాయకులు దువ్వా సాగర్, మానుకొండ రవికిరణ్, రామకృష్ణ, కె. నాగేశ్వరరావు, మూర్తి, కోటి శివారెడ్డి, చేబ్రోలు నారాయణ, సుభాన్, అర్షద్, పాష, గోపి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలి...

**కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కూడిన ఇందిరమ్మ గ్రామ కమిటీలను రద్దు చేయాలి...**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 28.** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి జిల్లా అధికారులు,ఎమ్మెల్యే వెంటనే స్పందించాలి..

-ఎంపీడీవో కార్యాలయం ముందు సిపిఎం ధర్నా...

వలిగొండ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి అర్హులైన వారందరికీ ఇండ్లను మంజూరు చేయాలని, ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపిక కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు

శనివారం రోజున ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపికలో జరిగిన అవకతవకల పై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఎంపీడీవో జితేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు

ఈ సందర్భంగా మాటూరి బాలరాజు,మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామిలు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఇండ్ల మంజూరీ లేక అనేక మంది పేదలు ఇండ్ల కోసం ఆశగా ఎదురు చూస్తుంటే ఒకవైపు ఇండ్లను మంజూరు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించడంలో మాత్రం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పరిమితం చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పథకంగా మార్చిందని దీంతో అనేకమంది నిరుపేదలైన లబ్ధిదారులు వారికి ఇండ్లురాక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు

కాంగ్రెస్ పార్టీ కనుసనల్లో గ్రామాల్లో అధికారులు నియమించిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన పథకంగా మార్చారన్నారు ఇంత జరుగుతున్న అధికారులు ఏమాత్రం పట్టనట్టుగా అధికార పార్టీ నాయకుల చర్యలకు వత్తాసు పలికే విధంగా చూసి చూడనట్లుగా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని అనేక గ్రామాల్లో వివిధ ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేశారని, మరోవైపు 5 ఎకరాల పైన భూములు ఉన్నవారికి ఇండ్లను మంజూరు చేశారని నిజమైన పేదలకు ఇల్లు లేని లబ్ధిదారులను విస్మరించారని ఇప్పటికైనా అధికారులు తమ అలసత్వాన్ని వీడి వాస్తవ లబ్ధిదారులను గుర్తించే చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు

ప్రభుత్వం ప్రకటించిన లబ్ధిదారుల లిస్టులో ఉన్న అనేక గ్రామాల్లో చాలామంది ప్రభుత్వ నిబంధనల మేరకు ఇల్లు కట్టుకోవడానికి సిద్ధంగా లేరని నిబంధనలను వెంటనే సడలించాలని ఒకవేళ ఇల్లు కట్టుకొని వారి స్థానంలో పేదలైన అర్హులకు ఇండ్లను కేటాయించాలని గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు




ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు,చీర్క శ్రీశైలం రెడ్డి, కొండె కిష్టయ్య,కవిడే సురేష్, బూడిద మనమ్మ,దొడ్డి బిక్షపతి, ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష కార్యదర్శులు రాధారపు మల్లేశం,రుద్రపల్లి రామలింగం,నాయకులు గర్దాసు నరసింహ,పలుసం స్వామి,గూడూరు చిన్న బుచ్చిరెడ్డి,దయ్యాల మల్లేశం,శీలం ఇందిర, పలుసం లింగం,రేకల లక్ష్మీనారాయణ,చేగురి నగేష్,పబ్బు నారాయణ,కొండూరు సత్తయ్య,కొమ్ము స్వామి, మంగ బాలయ్య,భూమి బాల శంకర్,కొమ్మిడి సత్తిరెడ్డి, మెట్టు రవీందర్ రెడ్డి,చేగురి నరసింహ,వేముల చంద్రయ్య,పిట్టల అంజయ్య,ఏటెల్లి నరసింహ,వేముల లక్ష్మయ్య, సలిగంజి నరసింహ, రాజయ్య, మురళీ కృష్ణ,పెద్దగోని భీమరాజు,వడ్డెమాని మధు,కందుల మచ్చగిరి, గంగాపురం వెంకటేశం,రోండి మల్లేశం,వట్టిపెల్లి చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన నిర్మించుకోవాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఉచిత ఇసుక, మట్టి అందజేస్తాం
- మంజూరు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వెంటనే చేపట్టాలి
- సత్తుపల్లి, పెనుబల్లి మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్- 28:**గ్రౌండింగ్ అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సత్తుపల్లి మండలం కొత్తూరు, పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామాల్లో పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పురోగతి ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. లబ్దిదారులతో సమస్యలు ఉన్నాయా, ఇసుక ఉచితంగా ఇస్తున్నారా, అధికారుల సహకారం గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మంజూరు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వంద శాతం చేయాలన్నారు. ముగ్గు వేయించి, రికార్డు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సత్తుపల్లి మండలానికి 576 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 467 ఇండ్లు నిర్మాణాలు ప్రారంభం అవగా, పెనుబల్లి మండలంలో 612 మంజూరయిన ఇండ్లలో 541 ఇండ్లు నిర్మాణంలో వివిధ దశల్లో ఉన్నాయన్నారు.

మండలానికి ఎంత మేర ఇసుక, మట్టి అవసరమో, ముందుగానే డంప్ చేసుకోవాలని, ఎఇ ద్వారా సంబంధిత తహసీల్దార్ కూపన్లు జారీచేస్తారని, అట్టి కూపన్లతో లబ్ధిదారులు పొందవచ్చని అన్నారు. ప్రతి సోమవారం నిర్మాణాలు పూర్తయిన లబ్ధిదారులకు డబ్బులు వారి ఖాతాల్లో జమ అవుతాయన్నారు.

కొత్తూరు గ్రామంలోని రేకుల కాలనీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకొని, ఇందిరమ్మ ఇండ్ల కాలనిగా రూపుదిద్దుకోవాలని కలెక్టర్ అన్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకొని గృహ ప్రవేశానికి పిలవాలని లబ్దిదారులతో అన్నారు.

కలెక్టర్ క్షేత్ర పరిశీలన సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, ఎంపిడివో లు నాగేశ్వరరావు, అన్నపూర్ణ, తహశీల్దార్లు సత్యనారాయణ, నారాయణ మూర్తి, హౌజింగ్ ఏఇ లు పవన్ కళ్యాణ్, కమల్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## క్లినికల్ శిక్షణ కొరకు జూలై 11లోగా దరఖాస్తు చేసుకోవాలి...

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -28:**ఇంటర్మీడియట్ ఎం.పీ.హెచ్.డబ్ల్యూ. (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన వారికి ఖమ్మం జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు తిరుమలాయపాలెం, సత్తుపల్లి, మధిర నందు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు ఆసుపత్రి పేరునా డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూలై 11 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వన మహోత్సవానికి పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి
- పెనుబల్లి ఎంపిడివో కార్యాలయంలో వన మహోత్సవం, ఉపాధి హామీ పథకం అమలుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్-28:**వన మహోత్సవం క్రింద నిర్దేశిత లక్ష్యాన్ని అధికారులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, వన మహోత్సవ కార్యాచరణ, ఉపాధి హామీ పథకం అమలుపై పెనుబల్లి మండల ఎంపిడివో కార్యాలయంలో అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మానవ మనుగడకు చెట్ల ఆవశ్యకత దృష్ట్యా, వన మహోత్సవం క్రింద మొక్కలు నాటి, వాటి సంరక్షణ చేపట్టాలన్నారు. మొక్కలు నాటుటకు పటిష్ట ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలన్నారు. ఏ మొక్క, ఏ రోజు, ఎక్కడ నాటుతారు, వాచ్ అండ్ వార్డ్ తదితర విషయాలు స్పష్ట పరచాలన్నారు. నాటిన మొక్కల పరిరక్షణ చేయాలని, వంద రోజులు వాటిని జాగ్రత్తగా కాపాడితే, ఆ తర్వాత అవి మనుగడ పొందుతాయన్నారు.

నర్సరీల్లో ఎన్ని మొక్కలు లభ్యంగా ఉన్నవి, మొక్కలు నాటుటకు ఎన్ని ప్రదేశాలు గుర్తించింది ప్రణాళికలో ఉండాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కొరకు 8 ఫీట్ల పైబడిన ఎత్తు గల మొక్కలు నాటాలన్నారు. హైవే ఎంత పరిధి ఉన్నది చూసుకొని, రోడ్డుకిరువైపుల కిలోమీటర్ కు 400 చొప్పున మొక్కలు నాటుటకు కార్యాచరణ చేయాలన్నారు. నాటిన మొక్కల సంరక్షణ బాధ్యత సంబంధిత గ్రామ పంచాయతీకి అప్పగించాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో ఏపుగా పెరిగి, మంచి నీడ నిచ్చే వేప, మర్రి, రావి, జువ్వి, నేరేడు లాంటి వాటిని ఎంచుకోవాలన్నారు.

ఉపాధి హామీ క్రింద మండల టార్గెట్ ను కలెక్టర్ సమీక్షించారు. ఎన్ని పని దినాలు, ఏ ఏ పనులు చేపట్టారు, మేజర్ పనులు ఏవి చేపట్టినవి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉపాధి హామీ లో మెటీరియల్, వేజ్ క్రింద ఎంత మొత్తం ఖర్చయింది అడిగి తెలుసుకున్నారు. రోజువారీ కూలీ రూ. 280 ఇస్తున్నట్లు, దీనిని 300 ఇచ్చే విధంగా పనులు చేపట్టాలన్నారు. ఫిష్ ఫాడర్ పాండ్స్, సిసి రోడ్లు, క్యాటిల్ షెడ్లు ఎక్కువగా చేపట్టాలన్నారు. ఫిష్ ఫాడర్ పాండ్స్ తో ఉపాధితో పాటు, ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని కలెక్టర్ అన్నారు.

ఈ సమీక్షలో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, పెనుబల్లి ఎంపిడివో డి. అన్నపూర్ణ, తహశీల్దార్ నారాయణ మూర్తి, ఏపివో బి. మధుసూదన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఈ-పాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు
- తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/సత్తుపల్లి, జూన్-28:**రైతులకు వ్యవసాయానికి కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు జిల్లాలో అందుబాటులో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్ సత్తుపల్లి లోని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు.ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో విత్తనాలు, ఎరువులు, మందుల లభ్యతను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ విత్తనాలు ఎక్కువగా అమ్ముడవుతున్నది, రైతులు అడిగే రకాలు అందుబాటులో ఉంచుతుంది అడిగి తెలుసుకున్నారు. ఎరువులు ఈ-పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలు జరగాలని, మాన్యువల్ గా అంగీకరించేది లేదని కలెక్టర్ అన్నారు. ఈ-పాస్ మిషన్ పనితీరును పరిశీలించారు. విక్రయాల రిజిస్టర్లు నిర్వహించాలన్నారు.




ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం సన్నాలకు బోనస్ ఇస్తుండడంతో, రైతులు వరిపై మొగ్గు చూపుతున్నారని, అధిక లాభాలున్న హార్టికల్చర్ పట్ల రైతులను ప్రోత్సహించాలన్నారు. పామాయిల్ పంట చాలా లాభదాయకమని, అంతర పంటలుగా ఇతర పంటలను సాగు చేయవచ్చని అన్నారు. డ్రోన్ తో ఎరువుల, క్రిమీ సంహారకాల పిచికారీ తో ఖర్చు, సమయం ఆదా అవుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, వారి వారి లక్ష్యం మేరకు విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాల తనిఖీలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వి. శ్రీనివాస రెడ్డి, సత్తుపల్లి మండల వ్యవసాయ అధికారి వై. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఇల్లెందులో సిద్ధార్థ హెల్త్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్) జూన్ 28,** సిద్ధార్థ నేచర్ క్యూర్ అండ్ హెల్త్ సెంటర్ ను శనివారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఇల్లెందు పట్టణంలోని మార్కెట్ యార్డు రహదారిలో నెలకొల్పబడిన ఈ హెల్త్ సెంటర్ ను ఎమ్మెల్యే కోరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య కు ఈ సందర్భంగా సెంటర్ నిర్వాహకులు నేచురోపతి ఆక్యుపంక్చర్ అండ్ కైరో థెరపిస్ట్ లింగాల వెంకన్న బిపి, వైద్య పరీక్షలు చేశారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య కు అన్నీ నార్మల్ గా ఉన్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఇల్లెందు ఏరియా ప్రజలకు నేచురోపతి ఆక్యుపంక్చర్ సెంటర్ కూడా అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని, వివిధ రకాల దీర్ఘ కాలిక నొప్పులకు మంచి పరిష్కారం ఈ సెంటర్ చూపిస్తుందని, దీనిని ఇల్లెందు ఏరియా ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇల్లెందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ రేళ్ళ లక్ష్మి, మండల వైస్ ఎంపిపి మండల రాము, ప్రముఖ ప్రకృతి వైద్యులు డాక్టర్ పిసివి స్వామి, ప్రముఖ రచయిత, గాయకులు కొమిరె వెంకన్న, పోలారం మాజీ ఉప సర్పంచ్ శ్రీరాం కోటయ్య, ప్రముఖ ఆక్యుపంక్చర్ డాక్టర్ ఎల్ ఉదయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, తాటి బిక్షం, ప్రభుత్వ ఉపాధ్యాయులు సుందర్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** :ఆత్మకూర్:- మండల కేంద్రానికి చెందిన ఎండీ యూసుబి (%ఔ/ూ% రహీం) అనారోగ్యంతో బాధపడుతూ,అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (%జవీ=ఖీ-ూాజ%)కి దరఖాస్తు చేసుకున్నారు దీనిపై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు ప్రత్యేక చొరవ తీసుకొని ?5,00,000 (ఐదు లక్షల రూపాయలు) మంజూరు చేయించడం జరిగింది...ఈ చెక్కును ఆమె కుటుంబానికి ఈ రోజు ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారు అందజేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “పేద, దిగువ, మధ్యతరగతి ప్రజలకు భరోసా ఇచ్చేలా మానవతా విలువలతో కూడిన పాలన అందించడమే మా లక్ష్యం. ఎవరూ ఆరోగ్య సమస్యల వల్ల అప్పుల బారిన పడకుండా, ఆర్థిక భారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుంది” అన్నారు...ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,ఎండీ కరీం, ఎండీ జమాల్,ఎండీ షానూర్, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు...

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
ఆదివారం | తెలంగాణ
29 జూన్2025
cknews@gmail.com

Follow: @cknews

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలి......

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వైద్య శాఖ ప్రజలకు సేవా దృక్పథంతో పని చేయాలి
- నూతన ప్రాంతీయ ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు
- సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/సత్తుపల్లి, జూన్- 28:**ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలలో విశ్వాసం కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య శాఖ సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్, సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శనివారం తనిఖీ చేశారు. ఆస్పత్రి అంతా కలియతిరిగి, స్కానింగ్ గది, జనరల్ ఓపి, డ్రెస్సింగ్ రూం, ఇంజక్షన్ రూం, ఎక్స్ రే రూం, డెంటల్ విభాగం, ఫార్మసీ, డయాలసిస్ వార్డులను లను పరిశీలించారు.

ఏఎన్సి రిజిస్ట్రేషన్, ఎన్సిడి సర్వే గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు గురించి అడిగి, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల వైద్యులు ఉన్నారా, ఏ ఏ విభాగాల వైద్యుల అవసరం ఉన్నది అడిగి తెలుసుకున్నారు. స్కానింగ్, ఎక్స్ రే విభాగంలో టెక్నీషియన్ లు ఉన్నది, ఇంకా ఏమేం అవసరాలు ఉన్నది ఆడిగారు. నాల్గవ తరగతి సిబ్బంది సరిపోను ఉన్నట్లు, క్రొత్త భవనానికి తగ్గట్లు పారిశుద్యానికి మరింత సిబ్బంది నియమించుకోవచ్చన్నారు. పారా మెడికల్ సిబ్బంది వివరాలు అడిగారు. అందుబాటులో ఉన్న మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడా ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో ఉండాలని తెలుపుతూ, ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

జనరల్ ఓపి ఆన్ లైన్ లో జరుగుతుందా, మాన్యువల్ గా జరుగుతుందా అని అడిగగా, రెండు విధాలుగా జరుగుతున్నట్లు వైద్యాధికారులు సమాధానం ఇచ్చారు. ఆన్ లైన్ ఓపి నమోదు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. డయాలసిస్ విభాగం ద్వారా ప్రతి రోజు 20 మందికి డయాలసిస్ చేపడుతున్నట్లు, ఏరియా ఆసుపత్రి పరిధిలో 41 మంది రోగులు డయాలసిస్ కొరకు నమోదైనట్లు, వీరే రిపీటెడ్ గా వస్తున్నట్లు తెలిపారు. వ్యాధి వచ్చాక కాక, రాకుండా నియంత్రణ చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ఆహారం, జీవన శైలి పై చైతన్యం తేవాలని కలెక్టర్ అన్నారు. పెయిన్ కిల్లర్ల వాడకం తగ్గించాలని, మెడికల్ షాపులు పెయిన్ కిల్లర్ల అమ్మకంపై నియంత్రణ చేయాలని అన్నారు.

ఏరియా ఆసుపత్రికి కావాల్సిన పరికరాలు అందజేస్తామని, కాంట్రాక్టు రెన్యూవల్ కు చర్యలు చేపడతామని, ఆసుపత్రిలో జనరల్ సర్జన్ నియామకానికి, అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల శుభ్రతపై చైతన్యం కలిగించాలని కలెక్టర్ అన్నారు. మందుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వైద్యాధికారులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు.

అంతకుముందు కలెక్టర్, రూ. 34 కోట్లతో నిర్మిస్తున్న ఆసుపత్రి నూతన భవనాన్ని క్షుణంగా పరిశీలించారు. కొత్త భవనంతో ప్రజలకు మరిన్ని వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, చిన్న చిన్న పనులు ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. రూ. 25 కోట్లతో నిర్మాణంలో ఉన్న నర్సింగ్ కళాశాల నూతన భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిసిహెచ్ఓ డా. రాజశేఖర్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి 50 లక్షలు మంజూరు

- 50 లక్షల నిధుల మంజూరు పట్ల సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లకు కృతజ్ఞతలు
- దేవాదాయ శాఖ ఈఓ శివకుమార్, మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్ నిధుల మంజూరు పట్ల భక్తుల హర్షం
- ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి పల్లకి సేవ



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 28:**షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో శివకుమార్ తెలిపారు. శనివారం దేవాలయంలో భజన భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, ప్రమోద్, కృష్ణ, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో శివకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ప్రభుత్వం దేవాలయంలో పలు అభివృద్ధి పనులకు 50 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. ఆ నిధులతో దేవాలయంలో గాలిగోపురం, మంటపం, మినీ రాజగోపురం వంటి నిర్మాణాలు చేపడతామని తెలిపారు. భక్తులు, దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి 50 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భగవంతుని ఆశీర్వాదంతో దాతలు, భక్తుల సహకారంతో దేవాలయాన్ని మరింత సర్వాంగ సుందరంగా నిర్మానాలు చేపడతామని తెలిపారు. దేవాలయ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, క్యాసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, ( వెంకటేష్) జూన్ 28,**ఇల్లందు ఏరియాలోని కోయగూడెం, జెకె 5 ఓసీ, సీహెచ్పీలను సింగరేణి డైరెక్టర్ గౌతమ్ పోట్రు శనివారం సందర్శించారు. మొదట కోయగూడెం సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి అక్కడ జరుగుతున్న రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జీఎం వి.కృష్ణయ్యని అడిగి తెలుసుకున్నారు. ఓసి పనిచేయున్న సర్ఫేస్ మైనర్ భారీ యంత్రం ద్వారా ఉత్పత్తి ప్రక్రియను, బొగ్గు నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి ఐయే లాగా చూడాలన్నారు.



# జూలై 9 సమ్మెను జయప్రదం చేయండి: సీఐటీయు పిలుప





**ప్రకాశం జిల్లా, వెలిగండ్ల, సి కే న్యూస్జూన్ 28:**జూలై 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయు మండల కార్యదర్శి రాయల మాలకొండయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం వెలిగండ్లలో జరిగిన సీఐటీయు సమ్మె సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ, కార్మిక హక్కులను కుంచిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిరసిస్తూ ప్రతి కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని కోరారు.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు రూ.26,000 కనీస వేతనంతోపాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ, ఆశ, కుకింగ్, ఆయా, ఈవోపి కార్మికుల ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని తెలిపారు.ఈ సమావేశంలో సీఐటీయు అధ్యక్షురాలు ఎస్తేరమ్మ, ఆశ వర్కర్ నాయకులు ఎం. రాణమ్మ, వై. జయకుమారి, ఈవోపి నాయకురాలు కాకర్ల నాగేశ్వరి, అంగన్వాడీ నాయకురాలు చిన్న మరియమ్మ, ఇతర నేతలు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లకు ఇండ్లు ఇవ్వాలి

- బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కుమ్మరి సిద్దిరాములు



**(టేక్మాల్ సీ కే న్యూస్ ప్రతినిధి,** రాష్ట్రంలోని జర్నలిస్టులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే వారికి ఇండ్లు కేటాయించాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమ్మరి సిద్దిరాములు డిమాండ్ చేశారు. పత్రికా రంగం ప్రజల గొంతు అని వారి సేవలను గౌరవించే విధంగా ప్రభుత్వం ప్రవర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. "ప్రజల సమస్యలు అధికారులకు తెలియజేసే పాత్రలో జర్నలిస్టులు ఎప్పుడూ ముందుండుతున్నారు. కానీ వారి పరిస్థితి మాత్రం అధ్వానంగా ఉంది. కొందరికి తలకు పైకప్పు కూడా లేదు. ప్రభుత్వం సానుభూతితో స్పందించి, ప్రతి జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్లు కేటాయించే విధంగా ఒక ప్రత్యేక పథకం ప్రవేశపెట్టాలి అని సిద్దిరాములు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి మరియు సమాచార శాఖ మంత్రులకు వినతిపత్రం పంపే ప్రక్రియను కూడా త్వరలో చేపట్టనున్నట్లు ఆయన తెలియజేశారు. జర్నలిస్టులు చేసిన సేవలకు గుర్తింపు ఇచ్చే సందర్భం ఇది అని, ప్రభుత్వం ముందడుగు వేయాలని సిద్దిరాములు కోరారు. తమ పార్టీ జర్నలిస్టుల పక్షాన నిలుస్తుందని, వారి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఎమ్మిగనూరు ఎంపిడిఓ ను పరామర్శించిన...

- ఎమ్మిగనూరు ఎంపీపీ జి. కేశన్న.



**ఎమ్మిగనూరు టౌన్, సీ కే న్యూస్ ప్రతినిధి,జూన్ 28,**అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఎమ్మిగనూరు మండల పరిషత్ అధికారిణి బంగారమ్మ ను శనివారం ఆదోని లోని ఎంపిడిఓ నివాసం కు ఎమ్మిగనూరు ఎంపీపీ జి. కేశన్న వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జి. కేశన్న ఎంపిడిఓ ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపిడిఓ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# బాల్యం భవిష్యత్తుకి పునాది



**ప్రకాశం జిల్లా ,వెలిగండ్ల , సీ కే న్యూస్ ప్రతినిధి, జూన్ 28:** బంగారు బాల్యం సమావేశంలో పాల్గొన్న ఎంపీడీవో ..

బాల్యం కోసం మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ బాలికల రక్షణ వంటి వాటి పై ప్రతి తల్లిదండ్రులకు గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు నేటి బాలలు చదువు ర్యాంకుల ఒత్తిడి కారణంగా ఆటపాటలకు దూరం కావడం తల్లిదండ్రులు విద్యార్థులతో తగినంత సమయం కేటాయించకపోవడం వలన ఒంటరితనం వంటి సమస్యలు వారిని చుట్టుముడుతున్నాయని తెలిపారు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తే ఈ పరిస్థితులు మారుతాయని తెలిపారు తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ సంరక్షణ అవసరం వారు మానసికంగా ఆరోగ్యంగా దృఢంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి చదువుకోడానికి మంచి భవిష్యత్తు నిర్మించుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలి ఇటువంటి పిల్లలను ఆదుకొని వారిని మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలి బంగారు బాల్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, మండల విద్యాశాఖ అధికారి దాసు ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ మహిళా పోలీసులు ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## కమలం కన్ను పడిందా?

వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై కూటమి పార్టీలోని రెండు పార్టీలే ఎక్కువగా స్పందిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎటూ అందులో ముందుంటుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా జగన్ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. కానీ మూడో మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ మాత్రం జగన్ విషయంలో ఎందుకో మౌనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ చేసే విమర్శలను తిప్పికొట్టడానికి బీజేపీ నేతలు ఎవరూ పెద్దగా ముందుకు రావడం లేదు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు ఎవరూ జగన్ పై విమర్శలు చేయకపోవడం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిందంటున్నారు. కనీసం రాష్ట్రంలో బీజేపీ లో ఉన్న జగన్ వ్యతిరేక నేతలు కూడా పెదవి విప్పడం లేదు.

**మోదీ మొదలు...**

ప్రధాని నరేంద్ర మోదీ నుంచి మొదలు పెడితే కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినా జగన్ ప్రస్తావన తేవడం లేదంటున్నారు తెలుగు తమ్ముళ్లు. గతంలో రాష్ట్రానికి వస్తే మోదీ, నిర్మాలా సీతారామన్, అమిత్ షా వంటి వారు వచ్చినప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా విమర్శలు చేసే వారని, కానీ నేడు కేంద్ర మంత్రులు సయితం జగన్ పేరు ప్రస్తావించకపోవడం ఎక్కడో డౌట్ కొడుతుందని అంటున్నారు. రాజధాని అమరావతి పనుల రీలాంచ్ కు వచ్చిన సందర్భంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ జగన్ పేరును తన ప్రసంగంలో చోటు ఇవ్వలేదు. ఇక జగన్ కు బీజేపీలో వ్యతిరేకులు రాష్ట్రంలో చాలా మంది నేతలున్నారు. పురంద్రీశ్వరి, సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు కూడా మౌనంగా ఉన్నారు.

**జగన్ పర్యటనల్లో...**

వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇటీవల పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో అపశృతి జరిగింది. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారంటూ కేసు నమోదయింది. అలాగే రెంటపాళ్ల పర్యటనలో జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు మరో కేసు నమోదయింది. అయినా సరే టీడీపీ, జనసేన నేతలు మినహాయించి బీజేపీ నేతల నుంచి రియక్షన్ పెద్దగా రాకపోవడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ సోషల్ మీడియాలో కూడా పలువురు సైకిల్ పార్టీ అభిమానులు ఇదే అనుమానాలను ప్రశ్నిస్తున్నారు. జగన్ పట్ల అంత సాఫ్ట్ కార్నర్ కమలం పార్టీకి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలతో అధినాయకత్వాన్ని నిలదీస్తున్నారు.

**నివేదికలు అందాయా?**

జగన్ పర్యటనలకు వస్తున్న ప్రజా స్పందనతో కేంద్ర ఇంటలిజన్స్ నివేదికలు ఏమైనా బీజేపీకి అందాయా? అన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పార్టీ నుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై దారుణమైన విమర్శలు చేస్తున్నప్పటికీ కమలం పార్టీ నేతలు కామ్ గా ఎందుకుంటున్నారని? ఇదేదో లోపాయికారీ ఒప్పందంలా తమకు అనిపిస్తుందని కొందరు టీడీపీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. అదే నిజమయితే కూటమికి భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు కాక తప్పదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. ఎన్నికలకు ముందు విమర్శలుచేసిన వారు ఇప్పుడు చేయకపోవడాన్ని చాలా మంది సోషల్ మీడియా హ్యాండిల్స్ లో గుర్తు చేస్తున్నారు.

# పురుషుల్లోనూ రొమ్ము క్యాన్సర్... ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త!

**మహిళల్లో అత్యధికంగా కనిపించే క్యాన్సర్లలో ముఖ్యమైనది బ్రెస్ట్ క్యాన్సర్**


**పురుషుల్లోనూ అరుదుగా కనిపించే రొమ్ము క్యాన్సర్**

**ప్రతి 1000 మంది పురుషుల్లో ఒకరు దీని బారినపడే అవకాశం**

**ముందుగా గుర్తించడమే చాలా ముఖ్యం**

రొమ్ము క్యాన్సర్... ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో చాలామందిని కబళించే క్యాన్సర్లలో ఇది ముఖ్యమైనది. మహిళలే కాదు, పురుషుల్లోనూ కొందరు రొమ్ము క్యాన్సర్ బారినపడుతుంటారు. ప్రతి 1000 మందిలో ఒకరు రొమ్ము క్యాన్సర్ బాధితులు అయ్యే అవకాశం ఉందని గురుగ్రామ్ కు చెందిన ఆన్ క్వెస్ట్ ల్యాబొరేటరీ మాలిక్యులర్ బయాలజీ అధిపతి డాక్టర్ వినయ్ భాటియా వెల్లడించారు.

అయితే మహిళలకు మమ్మోగ్రామ్ వంటి టెస్టుల ద్వారా రొమ్ము క్యాన్సర్ ను ముందే పసిగట్టే అవకాశం ఉండగా, పురుషులకు నిర్దిష్ట ప్రమాణాలతో కూడిన ముందస్తు పరీక్షలు దాదాపుగా లేవనే చెప్పాలి. దాంతో, పురుషులు తమ రొమ్ము కణజాలంలో జరిగే మార్పులను గుర్తించలేక, అవి సాధారణమైన మార్పులే అనుకుని బ్రెస్ట్ క్యాన్సర్ మరింత ముదిరిపోయే ప్రమాదం తెచ్చుకుంటున్నారని డాక్టర్ వినయ్ భాటియా వివరించారు. పురుషుల్లో 60-70 ఏళ్ల వయసున్న వారిలో రొమ్ము క్యాన్సర్ కేసులు అత్యధికం. కుటుంబ గత చరిత్రను పరిశీలిస్తే, ఆ కుటుంబంలోని మహిళలు ఎవరైనా రొమ్ము క్యాన్సర్ కు గురైతే, ఆ కుటుంబంలోని పురుషులు రొమ్ము క్యాన్సర్ బారినపడే అవకాశాలు ఉంటాయి. మహిళలకు మాదిరే రొమ్ము భాగంలో గడ్డలు ఏర్పడతాయి. రొమ్ము బుడిపెల నుంచి రక్తం కారడం, ఇతర స్రావాలు బయటికి రావడం, రొమ్ము బుడిపెలు కుచించుకుపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాదు, రొమ్ము పక్కన ఉండే చర్మంలో మార్పులు, నొప్పి వంటి అదనపు లక్షణాలు పురుషుల్లో రొమ్ము క్యాన్సర్ కు సంకేతాలు. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సాయం తీసుకోవాలి. పురుషుల్లో రొమ్ము క్యాన్సర్ ను గుర్తించేందుకు పూర్తిస్థాయి శారీరక పరీక్షలు, ఎక్స్ రే, బయాప్సీ, హిస్టోపాథాలనీ, హార్మోన్ రిసెప్టర్ పరీక్షలు నిర్వహిస్తారు.



# ఈ జీవనశైలితో మరణ ముప్పు తక్కువ

**మొక్కల ఆధారిత ఆహారానికి ప్రాధాన్యం**

**కూరగాయలు, పండ్లు తీసుకోవాలి**

**ఉప్పు, చక్కెర తగ్గించేయాలి**

**తగినంత నిద్ర, స్నేహితులతో గడపడం ముఖ్యం**

ఉన్నంత కాలం ఆరోగ్యంగా జీవించాలి. ఆరోగ్యమే ఉంటే దీర్ఘకాలం పాటు నిశ్చింతగా జీవించొచ్చు. ఆరోగ్యానికి, ఆయుర్దాయానికి మధ్య అనుబంధం ఉంది. అందుకే ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యం ఇవ్వాలి. హార్వర్డ్ టీహెచ్ చాన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ నిర్వహించిన తాజా అధ్యయనం ప్రకారం.. మెడిటేరియన్ జీవన విధానాన్ని ఆచరించే వారికి ముందస్తు మరణం ముప్పు తగ్గుతున్నట్టు ప్రకటించారు.

మెడిటేరియన్ లైఫ్ స్టయిల్ అంటే.. మొక్కల ఆధారిత ఆహారానికే పరిమితం కావడం. సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం, ఇతరులతో మంచి స్నేహ సంబంధాలు కొనసాగించడం. శారీరక చర్యలు ఉండేలా చూసుకోవడం. పండ్లు, కూరగాయలు, ముడి ధాన్యాలతోకూడిన ఆహారం తీసుకోవడం. ఈ విధానంలో ఉప్పు, చక్కెరలు గణనీయంగా తగ్గించేయాలి. తగినంత నిద్ర ఉండేలా చూసుకోవడం తప్పనిసరి.

1,10,799 మంది జీవన అలవాట్లను పరిశోధకులు అధ్యయనం చేశారు. ఇంగ్లండ్, వేల్స్, స్కాట్లాండ్ లో ఈ అధ్యయనం జరిగింది. తీసుకుంటున్న ఆహారం ఎలా ఉంటుంది? జీవనశైలిపై ప్రశ్నలు వేసి సమాధానాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా మూడు విభాగాలుగా వర్గీకరించి, వాటిపై ప్రశ్నలు సంధించారు. పండ్లు, కూరగాయలు, ముడి ధాన్యాలతో కూడిన ఆహారం. శారీరకరంగా శ్రమిస్తూ, తగినంత నిద్ర పోవడం, స్నేహితులతో గడపడం, ఉప్పు, చక్కెరలు తగ్గించడం గురించి తెలుసుకున్నారు.

తొమ్మిదేళ్ల తర్వాత గమనిస్తే, 4,247 మంది మరణించారు. ఒక్క కేన్సర్ వల్లే 2,401 మంది ముందస్తుగా ప్రాణాలు కోల్పోతే, 731 మందిని గుండె జబ్బులు బలి తీసుకున్నాయి. మెడిటేరియన్ లైఫ్ స్టయిల్ అనుసరించే విషయంలో మంచి స్కోరు ఉన్న వారికి మరణ ముప్పు 29 శాతం తక్కువగా ఉంటోందని పరిశోధకులు గుర్తించారు. ఇదేదో బావుందని చెప్పి వెంటనే మెడిటేరియన్ డైట్ ప్రారంభించకండి. పోషకాహార నిపుణులను సంప్రదించిన తర్వాతే, తమకు అనుకూలమైన విధంగా మెనూను అనుసరించడం మంచిది.



# నిద్రకు ముందు పసుపు కలిపిన పాలు సేవిస్తే ఎన్నో లాభాలు

**పసుపులో ఎన్నో ఆరోగ్య సుగుణాలు**

**ఇన్ ఫ్లమ్మేషన్ నుంచి ఉపశమనం**

**రక్తాన్ని శుద్ధి చేసే సామర్థ్యం**

పసుపు కలిపిన పాలను తాగడం అన్నది ఎన్నో తరాల నుంచి ఉంది. దీన్ని గోల్డెన్ మిల్క్ అని కూడా పిలుస్తారు. దీన్ని తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. తమ ఆరోగ్యాన్ని సహజసిద్ధంగా పెంచుకోవాలని చూసే వారికి ఇదొక మంచి ఔషధం అవుతుంది. పసుపులో యాంటీ మైక్రోబయల్, రక్తాన్ని శుద్ధి చేసే గుణాలు ఉన్నాయి. కనుక నిద్రించడానికి ముందు ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో పసుపు కలుపుకుని తాగాలి. దీనివల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళతాయి. రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీనివల్ల మొత్తం మీద ఆరోగ్యం పటిష్ఠమవుతుంది.

పసుపులో యాంటీ బ్యాక్టీరియా, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ ప్రాపర్టీలు ఉంటాయి. కనుక వ్యాధి నిరోధక శక్తి బలంగా మారడానికి ఇవి తోడ్పడతాయి. పసుపుకు రక్తాన్ని శుద్ధి చేసే సామర్థ్యం కూడా ఉంది. పసుపులోని ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ బరువు తగ్గేందుకు అనుకూలిస్తాయి. చర్మం ఆరోగ్యానికి పసుపు మంచిది. వయసు పెరుగుతున్న దశలో చర్మం ముడతలు పడకుండా కాపాడుతుంది. ముఖ్యంగా పుసుపులోని యాంటీ ఆక్సిడెంట్లు వృద్ధాప్యంలోని వారికి ఎంతో అవసరం. పసుపులో కర్కుమిన్ ఉంటుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. కడుపుబ్బరాన్ని తగ్గిస్తుంది. గాల్ బ్లాడర్ లో బైల్ తయారికి సాయపడుతుంది. పసుపులో యాంటీ ఇన్ ఫ్లమ్మేషన్ ప్రాపర్టీలు కూడా ఉన్నాయి. దీంతో రోజు రాత్రి పసుపు పాలను తాగడం వల్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది.



ఆకాంక్ష శర్మ గ్లామర్ మరియు గ్రేస్ ప్రసరిస్తుంది

# ప్రియాంక చోప్రాతో మహేష్ రొమాన్స్!





గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా- సూపర్ స్టార్ మహేష్ రొమాన్స్ కి ఛాన్స్ ఉందా? ఆ ఛాన్స్ రాజమౌళి తీసు కునే తీసుకుంటున్నాడా? అంటే అవుననే చిన్న లీక్ అందుతుంది. సాధారణంగా రాజమౌళి సినిమాల్లో రొమాన్స్ కనిపించదు. ఉన్నా? ఉన్నాదా? లేదా? అన్నట్లే ఉంటుంది. అంటే బాహుబలిలో ప్రభాస్-తమన్నా మధ్య చెరువు గట్టున సాగిన రొమాన్స్ లా. జక్కన్న సినిమాల్లో అశ్లీల సన్నివేశాలకు ఛాన్స్ ఇవ్వరు. ఆయన ఫోకస్ అంతా పాత్రలు..కథపైనే పెట్టి పనిచేస్తాడు. అవసరమైతే అర గంట సినిమా నిడివి పెంచు తానంటాడు తప్ప! బోల్డ్ సన్నివేశాలు తనవల్ల కాదంటాడు. బాహుబలి, ఆర్ ఆర్ ఆర్ ద్వారా ఆ విషయం అర్దమైంది. అంతకు ముందు తీసిన సినిమాల్లో కూడా ఎలాంటి రొమాన్స్ ఉండదు. కానీ ఎస్ ఎస్ ఎంబీ 29 లో మాత్రం హీరో-హీరోయిన్ మధ్య రొమాన్స్ డిమాండ్ చేస్తోందిట. ఆఫ్రికన్ బ్యాక్ డ్రాప్ లో సాగే స్టోరీ కావడం.. కథ చాలా వరకూ అడవిలో సాగుతుంది. పైగా అడ్వెంచర్ థ్రిల్లర్ . సోలోగా సాగే కౌబోయ్ ప్రయాణంలో మెరుపులా తారసపడిన ప్రియాంక మధ్య పరిచయ సన్నివే శాల్లోనే కొంత రొమాన్స్ రాసినట్లు లీకులందుతున్నాయి. కథ తయారీలో రాజేంద్ర ప్రసాద్ ఇలా ఉండా లని డిజైన్ చేసారుట. పెద్దాయన అంత క్లారిటీ రాసారంటే? రాజమౌళి కూడా నో ఛాన్స్ అనే అవకాశం ఉండదు. కన్విన్స్ అయి తీసే అవకాశం ఉంటుంది. సీన్స్ విషయంలో రాజమౌళి రాజీ పడరు. కానీ రొమాంటిక్ సన్నివేశాలంటే కాస్త తెగించి తీయాల్సి ఉంటుంది. ఈ సినిమా ద్వారా కొన్ని రూల్స్ ను రాజమౌళి బ్రేక్ చేయక తప్పేలా లేదు. ఇప్పటికే రెండు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం థర్డ్ షెడ్యూల్ జరుగుతుంది. తదుపరి కెన్యా పయనం ఉంటుంది.



## విజయ్ దేవరకొండ డ్యూయెల్ రోల్!

విజయ్ దేవరకొండ 13వ చిత్రం రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుంది. 1854-78 మధ్య రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో సాగే ఆసక్తికర స్టోరీ ఇది. ఇందులో విజయ్ శక్తి వంతమైన యోధుడి పాత్ర పోషిస్తున్నాడు. ఇంతవరకూ విజయ్ ఇలాంటి పాత్ర పోషించలేదు. దీంతో ఆ పాత్రకు సంబంధించి ప్రత్యేకమైన హార్స్ రైడింగ్ ట్రైనింగ్ కూడా తీసుకుం టున్నాడు.విదేశీ నిపుణుల ఆధ్వర్యంలో ఈ ట్రైనింగ్ జరుగుతోంది. ఇందులో హీరోయిన్ గా రష్మిక ఫైనల్ అయింది. పాత్రకు సంబంధించి రష్మిక కూడా ట్రైనింగ్ తీసుకుంటుంది. ఇటీవల కాలంలో విజయ్-రష్మిక జంటగా కనిపిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రాజెక్ట్ లో భాగంగా ఇద్దరు స్పెషల్ ట్రైనింగ్ కు హాజరువుతున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగు తున్నాయి. ఈ సినిమాపై రాహుల్ చాలా కాలంగా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో సినిమా గురించి మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఇందులో విజయ్ ద్విపాత్రాభినయం పోషిస్తున్నాడుట. అందులో ఓ పాత్ర యోదుధిగా ఉంటుందని ఇది ఫ్లాష్ బ్యాక్ లో వస్తుందిట. మరో రోల్ నెటి జనరేషన్ కు లింక్ అయి ఉంటుందిట. ఈ రెండు పాత్రల చుట్టూన ప్రధాన కథ తిరగుతుందిట. విజయ్ ఇంతవరకూ ఒకేసారి రెండు పాత్రలు ఏ సినిమాలోనూ పోషించలేదు.అతడికిది కొత్త ఎక్స్ పీరియన్స్ అవుతుంది. దీంతో ఆ పాత్రలు ఎలా ఉంటాయి? అన్న క్యూరియాసిటీ మొదలైంది. అలాగే సినిమా కోసం భారీ ఎత్తున సెట్ నిర్మాణం పనులు జరుగుతున్నాయట. ప్రస్తుతం విజయ్ నటిస్తోన్న కింగ్ డమ్ వచ్చే నెలలో రిలీజ్ అవుతుంది. అనంతరం విజయ్ ఫ్రీ అవుతాడు. దీంతో కొత్త ప్రాజెక్ట్ కు సంబంధించిన మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.



ట్రిప్తీ డిమ్రీ: బాలీవుడ్‌ను ఆక్రమిస్తున్న కొత్త యుగం ఫ్యాషన్